విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

బుధవారం 18 సెప్టెంబరు 2024 8 పేజీలు

వరదల్లో సర్వం కోల్పోయాం... ఆదుకోండి

మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. 31వ రోజు 'ప్రజాదర్బార్'లో ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి.. వారి నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రతిఒక్కరికి అండగా ఉంటామని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లు పూర్తిగా నీటమునిగాయని, ఇంట్లోని వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసమయ్యాయని ఉండవల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాస్, ఏ.సుబ్రహ్మణ్యం, ఎన్.వెంకట్రావు, సైదులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం అందించడంతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతుల కోసం విజయవాడలో మాదిరిగా గుంటూరు జిల్లాలోనూ ఉచిత సర్వీస్ సెంటర్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి -మిగతా 2 లో ...

సీఎంఏవైతో అర్హులకు ఇళ్లు

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పట్టణ, గ్రామీణ సమాజంలోని బలహీన తక్కువ ఆదాయ వర్గాల పేదలకు అందుబాటు ధరలో గృహాలను అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకం (సీఎంఏవై) అరుహలైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ కోరారు. మంగళవారం ఉదయం భారత ప్రధాని నరేంద్రమోదీ ఒడిశాలోని భువనేశ్వర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకమును లాంచనంగా ప్రారంభించగా కృష్ణాజిల్లా నుండి కలెక్టర్ డీకె. బాలాజీ కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి పాల్గొన్నారు. దేశ ప్రధాని భువనేశ్వర్ లో ఈ పథకం లాంఛనంగా ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని గృహ లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలు, మంజూరు అయిన గృహాలకు మొదట విడత నగదు విడుదల పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. వెంకట్రావు, మచిలీపట్నం నగర పాలక సంస్త మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌నగర్‌కు ఇళ్ల పట్టాలు ఇవ్వండి

ఎమ్మెల్యే రామాంజనేయులుకు కోట మాల్యాద్రి వినతి -2లో..

ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాదులను ఉపేక్షించం-8

ఫిర్యాదులు పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్రబ్యూరో,మచిలీపట్నం : ప్రజలు వారికి జరిగిన అన్యాయానికి న్యాయం కోసం పోలీసువారిని ఆశ్రయిస్తారని, వారి సమస్యలను సానుకూలంగా విని చట్టపరిధిలో విచారణ జరిపి పూర్తిస్థాయి పరిష్కారం దొరికేలా ప్రతి ఒక అధికారి కృషి చేయాలని కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల సమస్యలు విని వారి సమస్యలపై విచారణ జరిపి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా తెలుపుకునే అవకాశం కల్పించాలని సూచించారు.

నేడు వరద బాధితులకు సీపీఐ ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: వరద బాధితుల సహాయార్థం సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం10:30 గంటలకు పాత రాజరాజేశ్వరి పేట సాయిబాబా గుడి సెంటర్ నందు చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతిపాదనలు పంపండి

గుంటూరు ఛానల్ ఆధునీకరణకు అధికారులను ఆదేశించిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు ఛానెల్ ఆధునికీకరణకు సంబంధించి సవరించిన అంచనాలతో ఒక వారం లోపు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ జలవనరుల శాఖాధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ జలవనరుల శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు ఛానెల్ ఆధునికీరణ, పొడిగింపు, గుంటూరు నాలా, నల్లమడ వాగు ఆధునికీకరణకు సంబంధించి భూ సేకరణ పనుల అంశాలపై సమీక్షించారు. గుంటూరు నాలా ద్వారా మురుగు నీరు ప్రవహించి పొన్నూరు నియోజకవర్గానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలుపుతూ ఇందుకు సంబంధించి సమగ్రమైన ఆధునీకరణకు సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పొన్నూరు ఎమ్మెల్యే -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

వరదల్లో సర్వం కోల్పోయాం... ఆదుకోండి

తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆభరణాల తయారీ కోసం తాము ఇచ్చిన 630 గ్రాముల బంగారాన్ని మంగళగిరిలో పనిచేసే పశ్చిమ బెంగాల్‌కు చెందిన గోబెడ్ అనే వ్యక్తి అపహరించాడని, బంగారంతో పశ్చిమ బెంగాల్‌కు పారిపోయిన అతడిని అరెస్ట్ చేసి తమ బంగారాన్ని అప్పగించేలా తగిన చర్యలు తీసుకుని మంగళగిరికి చెందిన భువనగిరి బి.రవికుమార్, పి.కిరణ్, జి.నాగసాయి మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన వనమా అమ్ములు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మంగళగిరి ఆటోనగర్‌లో తమ కుటుంబానికి చెందిన 5 సెంట్ల స్థలాన్ని పఠాన్ ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మసీద్ దరియాబి మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. కుమార్తె వివాహం కోసం తమ స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అప్పటి ఆటోనగర్ ప్రెసిడెంట్ ఆలీ బాష వద్ద తనఖా పెట్టి లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాం. అనంతరం అప్పు చెల్లించి తమ పత్రాలను తిరిగివ్వాలని కోరాం. ఫోర్జరీ సంతకాలతో తమ స్థలాన్ని ఇతరులకు విక్రయించి ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాయం చేశారు. దోషులను శిక్షించి తమ స్థలాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.17 లక్షలను తిరిగి చెల్లించకుండా.. వైసీపీ నేత దేవినేని అవినాష్ అండతో బెదిరిస్తున్నారని ఉండవల్లికి చెందిన కూనపురెడ్డి రమేష్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. పలువురు సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

సీఆర్‌నగర్‌కు ఇళ్ల పట్టాలు ఇవ్వండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు చంద్ర రాజేశ్వరరావు (సీఆర్) నగర్‌లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇప్పించి, ప్రధాన రహదారి, కాలువలు, సైడు రోడ్లు ఏర్పాటు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ గత 17 సంవత్సరాల కాలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన ప్రజలు సీఆర్ నగర్‌లో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుని కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. అధికారులు అక్కడి ఇళ్ళకు ఇంటి పన్ను, స్వచ్ఛభారత్ ద్వారా ఇంటింటికి మరుగుదొడ్డు, ఆధార్‌కార్డులు, ఓటర్‌కార్డులు, పల్స్ సర్వే నిర్వహించి కొద్దిమేర నీటి బోర్లు వేశారని చెప్పారు. అదేవిధంగా ప్రధాన రహదారి కోసం గతంలో ఎస్టిమేషన్ వేశారని, కానీ ఇంతవరకు ప్రధాన రహదారిగాని, కాలువలు, సైడు రోడ్లు గాని ఏర్పాటు చేయలేదని వెల్లడించారు. మంచినీటి సౌకర్యం కూడా లేదని అన్నారు. వీలైనంత త్వరగా ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మాల్యాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దేవానాయక్, నూతలపాటి వెంకటేశ్వర్లరావు, బత్తుల శ్రీను, దూపాటి వెంకటరత్నం, మౌలాలి, కాసిం, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలు పంపండి

ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కోరారు. గుంటూరు ఛానెల్ పొడిగింపు 47 కి.మీల నుంచి 74.065 కి.మీ వరకు పొడిగింపు పనుల నిమిత్తం భూ సేకరణకు సంబంధించిన వివరములను, అందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. బచావత్ కమిటీ గుంటూరు చానెల్‌కు కేటాయించిన నాలుగు టీఎంసీల నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకొనుటకు గాను అవసరమైన పనులన్నింటిని ప్రణాళికాబద్ధంగా చేపట్టవలసిందిగా పొన్నూరు ఎమ్మెల్యే కోరారు. నల్లమడ వాగు ఆధునికీకరణకు సంబంధించి భూ సేకరణ, ఫేజ్-2 క్రింద పనులను వేగవంతం చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉమామహేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్‌కేవీ ప్రసాద్, డీఈ శివశంకర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి ఓఎస్డీ రూప్ కుమార్, కృష్ణమ నాయుడు, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి అదనపు పీఎస్ హరగోపాల్, చీరాల, రేపల్లె మురుగు నీటి విభాగం ఈఈ బొమ్మ మురళి కృష్ణ, వెంకటరత్నం, డివిజనల్ ఇంజనీర్ అనిల్, జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 2వ ఆసియా పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్‌కు చైర్మన్‌గా ఎన్నికైన కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కు ఎన్టీఆర్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఘంటా శ్రీనివాసరావు, డాక్టర్ సిరిపురపు కిరణ్ కుమార్ లు అభినందనలు తెలిపారు. సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వెలమ సంఘం గౌరవ అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు పాల్గొన్నారు.

సీనియర్ కమ్యూనిస్టు భారతమ్మ మృతి

విశాలాంధ్ర-విజయవాడ: సీనియర్ కమ్యూనిస్టు నేత, మహిళా సమాఖ్య నాయకులు ఉప్పలపాటి భారతమ్మ (77) మంగళవారం కొత్తూరు తాడేపల్లిలోని తన స్వగృహంలో మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె 20 సంవత్సరాల క్రితం కాలం చేసింది. ప్రస్తుతం భారతమ్మ తన పెద్ద కుమారుడు సంరక్షణలో వారి కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నారు. పార్టీ కుటుంబ నేపథ్యంలో చిన్ననాటి నుండి కమ్యూనిస్టు పార్టీ పట్ల మక్కువ తో, సభ్యత్వం స్వీకరించి, నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసంఘాలు నిర్వహించే అనేక ప్రజాపోరాటాలలో చురుక్కుగా పాల్గొంటూ తనదైన శైలిలో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందారు. కొత్తూరు తాడేపల్లి ప్రాంతంలో పేదలకు ఇళ్లు,భూములు పంచే భూ పోరాట కార్యక్రమాల్లో,వన సంరక్షణ సమితి సభ్యులకు అండగా,పేద బడుగు బలహీనర్గాల అభ్యున్నతి కోసం, మహిళా సాధికారత కోసం పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే ఉమ్మడి కృష్ణా జిల్లా రైతు సంఘం నాయకులు వెలగపూడి ఆజాద్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్సదుర్గా భవాని, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, మైలవరం ఏరియా పార్టీ కార్యదర్శి బుడ్డి రమేష్, ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం నాయకులు మల్లీడు యల్లమందారావు, కొత్తూరు తాడేపల్లి మండల కార్యదర్శి నరసింహారావు, భూక్యా దేశ్యా, అజిమర బాలాజి, ఈ.నాగులు, కంపా లక్ష్మయ్య తదితరులు భారతమ్మ నివాసానికి వెళ్ళి ఆమె మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. భారతమ్మ పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయంత్రం విజయవాడ ముత్యాలంపాడు స్మశాన వాటికలో ఆమె కుటుంబ సభ్యులు అంత్య క్రియలు పూర్తి చేశారు.

అత్యాచార బాధిత కుటుంబానికి

సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర, మచిలీపట్నం : మచిలీపట్నం గుమస్తాల కాలనీలో నివాసం ఉంటున్న అత్యాచారానికి గురైన మైనర్ కుటుంబాన్ని మంగళవారం సీపీఐ ప్రతినిధి వర్గం పరామర్శించి ఆ కుటుంబానికి ఆత్మధైర్యాన్ని ఇచ్చారు. గుమస్తాల కాలనీలో ఇటీవల కాలంలో గంజాయి, మందు విచ్చలవిడిగా సేవించి ఆ ప్రాంతంలోని కొందరు యువకులు విచక్షణారహితంగా వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంతమంతా ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి వీధిలైట్లు లేకపోవడం ఆ రోడ్డులో నడవడానికి స్థానిక ప్రజలు భయపడుతున్నారని ప్రతినిధి వర్గం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక తల్లి అందురాలు కావడంతో తాము భయానికి గురై అక్కడనుండి అమ్మమ్మ ఇంటికి వచ్చిందని, తమకు రక్షణ కల్పించాలని న్యాయం చేయాలని అందుకు మీ సహాయ సహకారాలు కావాలని కోరారు. పట్టణ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, మహిళా సమాఖ్య నాయకురాలు రత్నకుమారి, ఏఐటీయూసీ నాయకులు మోదుమూడి నాగరాజు, గాడి శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

వీధివిక్రయదారులను ఆదుకోండి

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ నగరంలో సంభవించిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో నష్టపోయిన తమను ఆదుకోవాలని చిరువ్యాపారులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో స్థానిక ప్రకాష్‌నగర్ సెంటర్‌లో వీధివిక్రయదారులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెద్దు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోజంతా కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న వారిని వరదలు తీవ్ర నష్టం కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారని చెప్పారు. చిన్నచిన్న వ్యాపారం చేసుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్న వీధివిక్రయదారులకు ప్రభుత్వం సహాయ సహకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, స్థానిక నాయకులు బొమ్మిశెట్టి జగన్‌మోహన్, లింగాబత్తిన శివకుమార్, యక్కలి కృష్ణ, సీమెచ్.స్రవంతి, ఎ.ఉమాశంకర్, ఆర్.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మున్సిపల్ కార్మికుడు కంపా రామదాసు మృతి

సీపీఐ, ప్రజాసంఘాల నాయకుల సంతాపం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు కాంపా రామదాసు కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతూ జిజిహెచ్‌లో వైద్యం పొందుతూ సోమవారం రాత్రి 12 గంటలకు మృతి చెందాడు. ఈయనకు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాందాసు మరణవార్త తెలియగానే సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు మల్నీడి యలమందారావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గా కోటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు టి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు, ఉపాధ్యక్షులు జి మధుసూదన్‌రావు, కార్యదర్శులు జోజి తిరుపతిరావు, గోపి దుర్గమ్మ, లాలమ్మ తదితరులు వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి రామదాసు మృతికి సంతాపాన్ని ఆయన కుటుంబానికి సానుభూతిని తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రమ్యకీర్తన, ఏఈ సాయిగణేష్, ఆర్ఐ రవితేజ కొండపల్లి, ఇబ్రహీంపట్నంలకు చెందిన మున్సిపల్ కార్మికులంతా వచ్చి నివాళులర్పించారు అనంతరం మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు

పెరియార్ ఆలోచనా విధానంలో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-విజయవాడ: సమాజంలో పెరుగుతున్న మూఢ నమ్మకాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరుస్తూ ముందుకు సాగాలని అందుకు పెరియార్, పూలే, అంబేద్కర్ ఆలోచనా విధానం మీద లోతుగా అధ్యయనం చేయాలని హేతువాద ఉద్యమ నాయకులు, అరసం కార్యదర్శి మోతుకూరి అరుణకుమార్ కోరారు, సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి 145వ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక దాసరిభవనంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న అరుణకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో సాగుతున్న దైవ భావన, మతం పేరుతో సాగుతున్న మోసాలు కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పెరియార్ తన గళం విప్పారని, సమాజాన్ని చైతన్య పరచడంలో భాగంగా ద్రావిడ ఉద్యమానికి, జస్టిస్ పార్టీకి నాయకత్వం వహించారని చెప్పారు. విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయి కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ శాస్త్రీయ సోషలిజం, అధ్యయనం లక్ష్యంగా విద్యార్థి సమాఖ్య ముందుకు సాగుతుందని దక్షిణ భారత దేశంలో ద్రావిడ ఉద్యమానికి పెరియార్ నాంది పలికారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు సాధిక్ బాబు, ఎస్ రంజిత్, జగదీష్, సుధీర్ సురేష్, కరిముల్లా పాల్గొన్నారు.

పరిశుభ్రత, పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛభారత్ దిశగా అడుగు తరుణంలో, స్వచ్ఛ విజయవాడ వైపు మరో ముందడుగు వేస్తూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్2 వరకు జరిగే "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అజిత్‌సింగ్ నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియం మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, స్వచ్ఛ విజయవాడ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జీ.సమరం, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర తొలత స్వచ్ఛత హి సేవ

పోస్టర్‌ను ఆవిష్కరించి బెలూన్లు విడుదల చేసి స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ప్రారంభించారు. బోండా ఉమా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుభ సంకల్పంతో మొదలైన స్వచ్ఛభారత్, ఇప్పుడు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా ఎంతో అందం పరిశుభ్రతగా మారిందన్నారు. స్వచ్ఛత హి సేవలో పాల్గొనేందుకు వచ్చిన అతిదులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేసి, జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి, సీఎంహెచ్ఓ డాక్టర్ పీ.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ సృజన, డీసీపీ జూబిన్, ఏఎంహెచ్‌వోలు, జోనల్ కమిషనర్లు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, సీవీఆర్ లయన్స్ క్లబ్, డీబీఆర్‌సీ ఎన్జీవో, అమృత హస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఇళ్లు ప్రభుత్వ బాధ్యత

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని ఉక్కు కళా వేదిక నందు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మనకు చిన్నప్పటి నుంచి మన పెద్ద వారు చెప్పున్నట్లుగా ఉంటాడటానికి ఇల్లు, తినడానికి ఆహారం, కట్టుకోడానికి బట్టలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పూసల పుల్లారావు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, కర్ల జోజి, గింజుపల్లి వెంకటరావు, సీనియర్ నాయకులు మైనేని రాధ, మున్సిపల్ కమిషనర్ రామ్మోహనరావు, అధికారులు, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలలో, అంగనవాడి కేంద్రాలలో వైద్య సిబ్బంది నులుపురుగుల నివారణకు ఆల్బెండ్ జోల్ టాబ్లెట్లు పంపిణీ చేసినట్లు యలమర్రు పిహెచ్సి వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మంగళవారం తెలిపారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత డ్రైవ్ హ్యాండ్ వాష్ పై అవగాహన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి మరియు ఏసీడీపీఓ నాగమణి.ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి. ఆధ్వర్యంలో పోషకాహార ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పెనుగంచిప్రోలు.. కొనకంచిలో అంగన్వాడి సెంటర్ 1, 6, 8, 12 సెంటర్లో స్వచ్ఛత డ్రైవ్‌మ రియుహ్యాండ్ వాష్ పై అంగన్వాడి సెంటర్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏసీ డిపి వో. నాగమణి. పెనుగంచిప్రోలు మండల అంగన్వాడీ సంఘం అధ్యక్షురాలు సువో శల. కొనకంచి. కార్యకర్తలు లక్ష్మి. నాగరాజా కుమారి. లక్ష్మి కుమారి. మరియు ఆయా నరేష్. రాణి లబ్ధిదారులు పాల్గొన్నారు.

బెల్ కంపెనీ ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కూచిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం బెల్ కంపెనీ (నిమ్మలూరు) అధికారుల ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డి.జి.ఎం. (విజిలెన్స్) కే శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశ ఆర్థిక రాజకీయ సామాజిక పురోగతికి అవినీతి ప్రధాన అవరోధమవుతోఃదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం,, పౌరులు, ప్రైవేట్ రంగం అందరూ అవినీతి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ భవాని, కూచిపూడి నాట్య కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, బెల్ మార్కెటింగ్ మేనేజర్.టి. ఈశ్వరరావు, సీనియర్ ఇంజనీర్ (ఈఎస్)డి. పవన్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ (ఫైనాన్స్) పి తరుణ్ కుమార్, డిప్యూటీ ఇంజనీర్ (ఐ ఎస్) శైలేష్తంబ్ పాల్గొన్నారు.

రూ.20 కోట్లతో పెడన నియోజవర్గ అభివృద్ధి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : పెడన నియోజకవర్గ అభివృద్ధికి సీఎం నారా చంద్రబాబు నాయుడు రూ.20 కోట్లను కేటాయించినట్లు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన పోడు గ్రామంలో జరిగిన మహర్షి విశ్వకర్మ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ మహర్షి విశ్వకర్మ మహాభారతం రోజుల్లోనే గొప్ప భవన నిర్మాణ వేత్తని కొనియారు. పెడన పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించడంతో 20 కోట్ల రూపాయలను అభివృద్ధి కొరకు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడిపి అధ్యక్షులు ఒరుగు తులసి రావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, స్థానిక సర్పంచ్ బస్వాని బంగార్రాజు, బొర్రా ఏడుకొండలు, పాశం నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రతి గ్రామం లో ప్రకృతి పరిరక్షణకు ప్రజల సహకారం చాలా అవసరమని డి.ఎల్.పి.ఓ. సంపత్ కుమారి అన్నారు. మంగళవారం చోరగుడిలో "స్వచ్ఛత హి సేవా -2024" కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం తో పాటు తాగు నీరు వీధిలైట్లపై ఎప్పటికప్పుడు పంచాయతీ పాలకులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57 శాతం మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియాను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది. రైతుల్లో 71 శాతం మంది గత సంవత్సరం రెండు సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుందని గోద్రెజ్ అగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు.

30న మినీ బ్యూటీ ఎక్స్ పో

విశాలాంధ్ర -విజయవాడ లబ్బీపేట: స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఈనెల 30వ తేదీన మినీ బ్యూటీ ఎక్స్ ఫో నిర్వహించనున్నట్లు ఎస్బిఎంఎస్ అకాడమీ, సైమా ప్రతినిధి రాఘవీ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ బ్యూటీ ఎక్స్ పోనీ ఎస్బిఎంఎస్ అకాడమీ, సైమా బ్యూటీ ఎక్స్ పో సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎక్స్పోలో బాలీవుడ్ సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్టులు జావిద్ హబీబ్, డాక్టర్ ఆమోద్ దోషి పాల్గొంటున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6:30 వరకు కొనసాగే ఎక్స్పోలో ప్రత్యేకంగా బాలీవుడ్ సెలబ్రిటీ హెయిర్ కట్స్ సెమినార్స్, ప్రాస్థటిక్ ,ఎస్ ఎఫ్ ఎక్స్, లోకల్ సెలబ్రిటీస్ మేకప్ సెమినార్స్ ఉంటాయన్నారు. సైమా (సౌత్ ఇండియా మేక్ ఓవర్ అవార్డ్స్) (గురూజీ, ద మాస్టర్, మామ్ - సూపర్ ఉమెన్ అవార్డులతో పాటు ఎక్స్పో అనంతరం ఫ్యాషన్ షో ని నిర్వహించనున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సెలబ్రిటీ వాళ్ళతో ఫ్రీ ఎడ్యుకేషన్ ఇప్పించడం ఎస్ బి ఎం ఎస్ అకాడమీ సైమా బ్యూటీ ఎక్స్ పో వారికే సాధ్యం, అలాగే ప్రతి ఒక్కరికి ఇదొక సువర్ణావకాశాము, ఇండస్ట్రీ పెద్దలను కూడా సన్మానం చేయడం జరుగుతుంది అని ఆంధ్ర ప్రదేశ్ నాయిని బ్రాహ్మణా సంగం అధ్యక్షుడు సూరి బాబు చెప్పారు. అనంతరం బ్యూటీ ఎక్స్ పో పోస్టర్ను సంస్థ ప్రతినిధులు, పెద్దల సమక్షంలో విడుదల చేశారు. ఈ సమావేశంలో, లిల్లి (పాలకొల్లు), జ్యోతి (విజయవాడ),షహనా, ప్రణవి, రజియా, రుక్సానా, ఒంగోలు ఉదయ, సిరి, తదితరులు పాల్గొన్నారు..

నేడు ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం విస్సన్నపేటలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డా.వీర్ల కిరణ్, జాన్‌టైటస్ తెలిపారు. ఉదయం 9గంటలకు స్థానిక లయన్స్‌క్లబ్ భవనం నందు జరిగే ఈ కార్యక్రమానికి క్లబ్ మాజీ గవర్నర్ డా.పుట్టగుంట సతీష్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న ప్రపంచ పర్యాటక దినోత్సవం-24ను పురస్క రించుకుని రాష్ట్రస్థాయి పర్యాటక ఎక్స్‌లెన్స్ అవర్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా పర్యాటక శాఖాధికారి శ్రీశిల్ప మంగళవారం తెలిపారు. 2023-24 సంవత్సరానికి ఆంధ్రప్రదేవ్ టూరిజం శాఖ 38 విభాగాలకు సంబందించి 41 అవార్డులకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఆయా సంస్థలు, ఆపరేటర్లు, యాజమాన్యాలు ఏపీ టూరిజం వెబ్‌సైట్‌లో దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసిన వాటిని ఈనెల 22వ తేదీలోపు స్థానిక ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్‌లోని 5వ ఫ్లోర్‌లో ఉన్న ఏపీ టూరిజం కార్యనిర్వాహక అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు- వినుకొండ

ఓ.యస్ నెం.217/2021

బిట్వీన్:

గ్రంధిశిల అల్లూరి సీతారామరాజు - వాది

ఎదిరి

కావేరి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిప్రజెంటెడ్ బై. మేనేజింగ్ డైరెక్టర్, యర్రబోతుల నాగశ్రీనివాస రెడ్డి - ప్రతివాదులు

టు:
కావేరి ఇంద్రస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,
రిప్రజెంటెడ్ బై. మేనేజింగ్ డైరెక్టర్,
యర్రబోతుల నాగశ్రీనివాస రెడ్డి,
తండ్రి వెంకటేశ్వరరెడ్డి, డోర్ నెం.76-18-220,
ప్లాట్ నెం.220, ఐరన్ యార్డ్,
భవానిపురం, విజయవాడ.

పై నెంబరు దావాలోని వాదివద్ద మీరు కావేరీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తరపున అప్పు తీసుకొని మీరు వాదికి తిరిగి చెల్లించనందున మీపై పై కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు శ్రీ జూనియర్ సివిల్ జడ్జికోర్టు, వినుకొండ వారు ఎన్ని పర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారా దావా నమన్లు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేసినందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము మీకు తెలియజేయునది ఏమనగా ది.26-09-2024న మీరు స్వయంగాను లేక మీ న్యాయవాది ద్వారాను పై కోర్టునకు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు, లేనియెడల శ్రీకోర్టువారు మీ పరోక్షముగా తీర్మానం చేయంగలరని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా:- 26-09-2024

చాగంటి వీరాంజనేయ చౌదరి,
సయ్యద్ మహమ్మద్ ఖాశిం,
వాది తరపు న్యాయవాదులు, వినుకొండ.
సెల్ నెం. 9848021892

స్వచ్ఛ రైలు-స్వచ్ఛ భారత్ అనే స్ఫూర్తి రావాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా మనము ఉండే పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ పిలుపునిచ్చారు. విజయవాడ డివిజన్‌లో స్వచ్ఛ రైలు-స్వచ్ఛ భారత్ ప్రచారం పక్షం రోజుల పాటు ప్రారంభమైన "స్వచ్ఛతా హి సేవ - స్వచ్ఛతా పఖ్వాడా" (పక్షోత్సవాలు) మంగళవారం నుండి అక్టోబరు 2 (గాంధీ జయంతి) వరకు కొనసాగిస్తారు.ప్రారంభం సందర్భంగా విజయవాడ రైల్వే స్టేషన్ తూర్పు ప్రధాన ద్వారంలోని క్లాక్ టవర్ వద్ద అధికారులు, సిబ్బంది చేత డిఆర్ఎం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. డిఆర్ఎం మాట్లాడుతూ భారతీయ రైల్వేలను క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చడానికి అందరూ

ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.మన పర్యావరణంలోని వృక్షజాలం,జంతుజాలాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారులు.సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై సామాజిక స్పృహ ఉండాలి

చల్లపల్లిలో "స్వచ్ఛతాహి సేవ"ర్యాలీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర-చల్లపల్లి : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న "స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంగళవారం చల్లపల్లిలో జెడ్పీ హైస్కూల్ వద్ద మొక్కలు నాటారు. జడ్పీ హైస్కూల్ వద్ద నుండి చల్లపల్లి సెంటర్ వరకు విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీకి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు, చెట్లను పెంచు- ఆరోగ్యాన్ని పంచు, చెత్త నుండి సంపద- చేద్దాం రండి ముందర, పర్యావరణాన్ని పరిరక్షించండి- భావితరాలను కాపాడండి, సాగునీటి వనరుల శుభ్రత- మన ఆరోగ్యానికి ఎంతో భద్రత, ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం- పర్యావరణాన్ని కాపా డుదాం అంటూ ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేస్తూ, కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగేశ్వర నాయక్, జెడ్పిసిఈఓ ఆనందకుమార్, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, జడ్పిటిసి రాజులపాటి కళ్యాణి, చల్లపల్లి సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి, స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారథి డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో సిహెచ్ చినరావ్నా లు, తాసిల్దారు వనజాక్షి, కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు, నాగళ్ళ భీమారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగులను నిర్మూలిద్దాం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- చిన్నారుల కడుపులో ఉన్న నులిపురుగులను అంతమొందించి వారికి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందిద్దామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని మంగళవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముంజులూరు జెడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ చిన్నారులకు నులిపురుగుల మాత్రలను వేసి వారి ఆరోగ్యభవిష్యత్తుకు బంగారు బాటలువేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సతీష్‌కుమార్, ఎంఈఓ త్రిపురసుందరి, ఎంఇఓ 2 వి వెంకటేశ్వరరావు, వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు ఉద్వాసన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: భారతీయుల అతి ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటి. బలం, జ్ఞానం, ఐశ్వర్యం, ఆనందం నాలుగింటి పరిపూర్ణ దివ్యతత్వమే గణపతి తత్వం. కృష్ణలంక కాళ్ళ వారి వీధి లోని చవితి పందిరిలో స్వామివారి ఉత్సవ పూజకు భక్తిశ్రద్ధలతో ఉద్వాపన చేసి ఊరేగింపుతో గణపతి నిమజ్జనం, మధ్యాహ్నం విఘ్నేశ్వరుని అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది. దాదాపు రెండు వేల మంది భక్తులకు విఘ్నేశ్వర భోజన ప్రసాదాన్ని గణపతి ఉత్సవ కమిటీ అందించారు. కార్యక్రమాలను గుడివాడ శ్రీదేవి, రాధా, రాందాస్, శివ, శివరామ్, ధనలక్ష్మి, శ్రీనివాసరావు, అవినాష్, శిరీష, జ్యోతి తదితరులు పర్యవేక్షిస్తూ, నిర్వాహణ చేశారు.

బాల్యంలోనే నులిపురుగుల నివారించాలి : విజయకుమారి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : పిల్లల కడుపు లో ఉన్న నులిపురుగులతో ఎనీమియా వస్తుందని, నివారణకు 19 సంవత్సరాల వయసులోపు ఉన్న ప్రతి ఒక్కరు నులిపురుగుల నివారణ మందు వాడాలని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమారి అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం చిన్నాపురం ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది నిర్వహించిన నులపురుగుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు.

రక్తహీనతపై అవగాహన కల్పించాలి : కరుణకుమారి

విశాలాంధ్ర- నందిగామ: పోషణ మహోత్సవాలు సందర్భంగా నందిగామ ఐసిడిఎస్ సూపర్వైజర్ కరుణకుమారి మంగళవారం చెరువుబజారు, మయూరి టాకీస్, భారత టాకీస్ అంగన్వాడీ కేంద్రాల వద్ద సంపూర్ణ పోషణ వెయ్యి రోజుల సంరక్షణ స్వచ్ఛత కార్యక్రమంలో రక్తహీనత గురించి స్త్రీలకు వివరిస్తున్నారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు అంగన్వాడి టీచర్స్ సరళ, దుర్గ,పద్మ పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం గూడూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పోతన స్వామి నాయుడు మండల అధ్యక్షులు స్కూల్ పిల్లలందరికీ టాబ్లెట్స్ మింగించారు. గూడూరు వెల్నెస్ సెంటర్ సి హెచ్ ఓ వేదశ్రీ , హెల్త్ అసిస్టెంట్ ఎం.బి.ఆర్ కోటేశ్వరావు సచివాలయ ఏఎన్ఎం నాగలక్ష్మి , మరియు స్కూల్ హెడ్మాస్టర్ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషకాలతో సంపూర్ణ ఆరోగ్య వంతులుగా కొనసాగాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సెక్టార్ లోని నిడుమోలు అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషకాహార మాసోత్సవ వేడుకలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నిసా ఆధ్వర్యంలో విద్యార్థుల బరువు, ఎత్తు పరిశీలించే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలీమున్నీసాతోపాటు పీ.హెచ్.ఎన్. కే సుజాత,హెల్త్ సూపర్వైజర్స్ పి విజయ కుమారి, కే శివశంకర్, ఏఎన్ఎం బివి నాగమణి, డి నాగలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : రామచంద్రపురంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్‌ను నిషేధించాలని, బహిరంగ మలవిసర్జన చేయకూడదని ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లను వాడుకోవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్ఎం, అంగన్వాడి కార్యకర్తలు సుజాత పద్మ లక్ష్మి సచివాలయ కార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. కాగిత

విశాలాంధ్ర-పెడన: ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛపెడన రూపకల్పనే లక్ష్యమని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పురపాలక సంఘంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ ఆఫీస్ నుండి బంటుమిల్లి రోడ్డు వరకు నిర్వహించిన స్వచ్ఛతాహి ర్యాలీ ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి , వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ కాజా పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల.శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, , ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థానికి నిలువెత్తు ప్రతిరూపం వావిలాల

విశాలాంధ్ర-గుడివాడ : నిస్వార్థానికి నిలువెత్తు ప్రతిరూపం కీర్తిశేషులు వావిలాల గోపాల కృష్ణయ్య అని డైట్ విశ్రాంత ప్రిన్సిపల్ ఎం.వి ఆంజనేయులు పేర్కొన్నారు. మంగలవారం తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో స్థానిక వాసవి చౌక్ లోని శ్రీకన్యక పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలోని మినీ కళ్యాణ మండపంలో అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు వావిలాల గోపాలకృష్ణయ్య 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీ వేత్త ముదిగొండ నాగ వీరభద్ర శాస్త్రి కి కీర్తిశేషులు వావిలాల గోపాలకృష్ణయ్య పూర్తి పురస్కారం 2024 ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి అయితా గోపాలకృష్ణమూర్తి, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొగ్గరపు తిరుపతయ్య, మానవతా స్వచ్ఛంద సంస్థ నేతలు దండమూడి విజయలక్ష్మి, దండమూడి సీతారామస్వామి, పిన్నమనేని వేణుగోపాలరావు, నందమూరి పద్మజ, అన్నపురెడ్డి గోపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డొంక రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: గొట్టుముక్కలలో పొలాలకు వెళ్లే కట్టెల డొంక రోడ్డు ఏనుగు గడ్డ వాగు వరదకువయ్యలు గా కోసుకుపోయి నామరూపాలు లేకుండా కొట్టుకుపోయింది. ప్రభుత్వం కలుగ జేసుకొని వెంటనే కట్టెల డొంక రోడ్డు ను తాత్కాలిక మరమ్మత్తులైన చేపట్టాల్సిన అవసరం ఉంది. గొట్టు ముక్కల అడవిలో వేంచేసి ఉన్న శ్రీమద్దులమ్మ తల్లి అమ్మవారి దేవా లయానికి వెళ్లాలన్న ఈ డొంక రోడ్డు లోని వెళ్ళాల్సి ఉండగా డొంక రోడ్డు కొట్టుకుపోవడంతో భక్తులు అమ్మ వారి దర్శనానికి వెళ్ళటానికి నానా ఇక్కట్లు పడుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : స్వచ్ఛతాహిసేవ-2024 కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తొలిరోజైన మంగళవారం నిర్వహించగా కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇస్లావత్ భవాని, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి. ఉమామహేశ్వరరావు, హెచ్ఎం గుంటూరు వెంకట సత్యప్రసాద్, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఏ.ఫణీంద్ర, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గుడివాడ : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గుడివాడ రూపకల్పనే తన లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, పురపాలక సంఘ ఉద్యోగులు, మెప్మా ఆర్పీలతో కలిసి ఎమ్మెల్యే రాము స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో గుడివాడ పట్టణ పరిధిలోని మెప్మా ఆర్పీలు, సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ ఉద్యోగులతో పరిసరాల పరిశుభ్రతకు తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే రాము సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు జరుగుతాయని మున్సిపల్ కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం తెలియచేశారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛతాహి సేవ సందేశాన్ని అధికారులు ఎమ్మెల్యే రాము వీక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం సుజాత, మున్సిపల్ డి.ఈ ప్రవీణ్, పురపాలక సంఘ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరువూరులో స్వచ్ఛత హి సేవ 2024

విశాలాంధ్ర-తిరువూరు: ఆంజనేయపురంలో మంగళవారం భారత్ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి కుటుంబరావు, ఎంపీటీసీ మామిడి కోటేశ్వరి, పంచాయతీ కార్యదర్శి తేనె నరేంద్ర , షేక్ మస్తాన్ వార్డు సభ్యులు దకూరి లక్ష్మయ్య, దివ్యమణి ,ఏఎన్ఎం రామకృష్ణమ్మ, అంగన్వాడి కార్యకర్త లలిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిషేక్ ఎమ్మెన్ కే శ్రీలత,తదితరులు పాల్గొని గ్రామస్తులు తో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల ప్రతిజ్ఞను చేయించడం జరిగింది.

'స్వచ్ఛతా హీ సేవ'

విశాలాంధ్ర-పెద కాకాని : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన 'స్వచ్ఛతా హీ సేవ' 2024 కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనరు ఆదేశాల ప్రకారం ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేవస్థానంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు దేవాలయంలో నంది మండ పం, ముఖ మండపం, సీలింగ్, ఫ్లోరింగ్, గోడలు, సీలింగ్ ఫ్యానులు, ప్రధాన దేవాలయం శ్లాబ్ పై భాగం శుభ్రపరిచారు. అన్నదాన భవనం, పొంగలి భవనం ఎదురు ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటినట్లు ఆలయ ఉప కమీషనరు డి.శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

విశాలాంధ్ర-తుళ్లూరు : మండల కేంద్రమైన తుళ్లూరులో మంగళ వారం స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్ర మం జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర నుంచి తులసీ థియేటర్ సెంటర్ వరకు మండల ప్రజా పరిషత్, పంచాయతీ, గ్రామ సచివాలయ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, పారిశుధ్య కార్మికులు తదితరులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తా మని, ప్లాస్టిక్ వినియోగంకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శివన్నారా యణ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ దినోత్సవం ప్రజల భాగస్వామ్యంతో జరగాలని ఆకాంక్షించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక కోదండ రామా లయం అభి వృద్ధికి బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం గన్నవరం గ్రామానికి చెందిన నర్రా తిరుపతిరాయుడు, రామ తులిశమ్మల జ్ఞాపకార్థం వారి కుమార్తె పూసల భారతమ్మ కుటుంబ సభ్యుల తర పున పూసల మణి ప్రసాద్ మంగళవారం లక్ష నగదును కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్రా బాలకృష్ణ, వెలినేని కృష్ణారావు, పోపూరి లక్ష్మీనారాయణ, నూతి శ్రీనివాసరావు, చాగంటి సత్యహర్ష, నూతి సాంబశివరావు, కాండ్రు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహా సంఘం నగర అధ్యక్షుడిగా కొండేపు శేఖర్ యాదవ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అఖిల భారత యాదవ మహాసంఘం నగర అధ్యక్షులుగా కొండేపు శేఖర్ యాదవ్ మంగళవారం నియమితులైయ్యారు. సంఘం నగర అధ్యక్షుడితో పాటు కమిటీ సభ్యులు కూడా ఎన్నికై య్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సంఘం జాతీయ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్‌లు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నగర అధ్యక్షుడిగా నియమితులైన కొండేపు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ నాపై ఉన్న నమ్మకంతో అఖిల భారత యాదవ మహాసంఘం నగర అధ్యక్షుడు బాధ్యతలు అప్పగించిన సంఘం జాతీయ అధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్‌కు, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్‌కు, అలాగే జిల్లా నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా యాదవులలో ఐక్యత, చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తానని, ముఖ్యంగా నిరక్షరాస్యతను నిర్మూలించే విధంగా తగు ప్రణాళికతో ముందుకు సాగుతానని ఆయన వెల్లడించారు.

మతం కంటే మానవత్వమే గొప్పది: డా.షమ సుల్తాన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మతం కంటే మానవత్వమే గొప్పదని హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తాన అన్నారు. గుంటూరు రూరల్ మండలం, ఓబులనాయుడు పాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానం నందు మాజీ సర్పంచ్ చింతా సుబ్బా రావు ఆధ్వర్యంలో 4యేళ్లుగా ప్రతి మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా మంగళ వారం అన్నదాన కార్యక్రమానికి డాక్టర్ షమ సుల్తాన ముఖ్య అతిథిగా ప్రారం భించారు. అన్ని దానాల్లో కెల్లా అన్న దానం గొప్పదని, అలాంటి అన్నదాన కార్యక్రమాలను సేవాభావంతో నిర్వహి స్తున్న దేవస్థాన కమిటీ సభ్యులను ఆమె అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయ నకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు వైద్య రంగాన్ని వ్యాపార రంగం గా మారిన నేటి రోజుల్లో కూడా హోప్‌విన్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ నజీరుద్దీన్, చైర్మన్ డాక్టర్ షమ సుల్తాన కేవలం రూ.10ల ఓపి ఫీజుతో వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని కొనియాడారు. వీరు ఎంతోమంది వైద్యులకు ఆదర్శం గా నిలుస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య సేవలు అందించి స్వామివారి ఆశీ స్సులు పొందాలని వారు ఆకాంక్షిం చారు. తొలుత దేవస్థానం నందు ఉదయం 6 గంటలకు స్వామివారి అలంకరణ.. 7 గంటలకు పూజా కార్యక్రమాలు.. ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు క్నూనపురెడ్డి శ్రీనివాసరావు, దేగల గణేష్, చొప్పా సుధీర్, హోప్‌విన్ హాస్పిటల్స్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నన్నపనేని లక్ష్మీ సేవా స్ఫూర్తి ఆదర్శనీయం

విశాలాంధ్ర-మంగళగిరి : రాయల్ బాంకెట్స్‌లో ఆంధ్ర నాటకకళా సమితి, నన్నపనేని బాపనయ్య, శీతా రావమ్మ అండ్ లక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో మంగళవారం ప్రముఖ సంఘ సేవకురాలు స్వర్గీయ నన్నపనేని లక్ష్మీ 2023, 2024 స్మారక పురస్కారాల కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత ప్రముఖ సంఘ సేవకురాలు అబ్బూరి రత్న లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు సమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ సంఘ సేవ కులు డాక్టర్ యర్రం నాగేశ్వరరావు హాజరయ్యారు. సభలో నాటక కళా సమితి, ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకటించిన పురస్కారాలను అందజేశారు. 2023 సంవత్సరానికి విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కామినేని పట్టాభి రామయ్య, 2024 సంవత్సరా నికి మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూషలకు నన్నప నేని లక్ష్మీ స్మారక పురస్కారాలు అంద జేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో కళా సమితి ఉపాధ్యక్షులు పరుచూరి వైఎన్ రావు, కోశాధికారి జవ్వాజి ప్రసాద్, సిటీకేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ రావూరి రమేష్ బాబు, గుత్తి కొండ ధనుంజయరావు, గోలి మధు పాల్గొన్నారు. తొలుత లక్ష్మీ చిత్రపటా నికి వివిధ రంగాల ప్రము ఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నన్నప నేని లక్ష్మీ స్మారక పురస్కారాల సంద ర్భంగా నేటి పౌరుషం పత్రిక లక్ష్మీ సేవా కార్యక్రమాలపై ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

హెచ్ఐవీ నివారణపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : హెచ్ఐవీ వైరస్ నివారణపై అవగాహన, మినీ కథల పోటీ నిర్వహిస్తున్నట్లు మారుతీ మహిళా సొసైటీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లక్కంరాజు సునీతా రాజు అన్నారు. మంగళవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ మారుతి మహిళా సొసైటీ స్వచ్ఛంద సంస్థ విజేతలకు ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేలు, మూడు ప్రోత్సాహక బహుమతులు ఒక్కొక్కరికి రూ.1,116లు, ప్రశంసా పత్రం అందజేస్తారని తెలిపారు. పాల్గొనే రచయితలు ఏ4 రెండు పేజీలు వ్రాత ప్రతి మించకుండా ఈ పోటీ కోసమే రాసిన కథను తమ పూర్తి చిరునామా మొబైల్ నెంబర్ తెలుపుతూ తమ ఎంట్రీలను అక్టోబర్ 30 లోపు లక్కంరాజు సునీతా రాజు, డైరెక్టర్, మారుతీ మహిళా సొసైటీ నులకపేట, ప్రెస్ క్లబ్ వద్ద, తాడేపల్లి 522501, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, (95739 39766) కు పంపాలని, పోటీ ఫలితాలు నవంబర్ 23న ప్రకటిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి మహిళ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పి.గంగ భవాని, ఈ.ప్రత్యూష, మారుతీ మహిళా సొసైటీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నగర మార్కెట్‌లోకి మహీంద్రా థార్ రాక్స్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పట్టణ ఆటోనగర్ లోని పయనీర్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలో సరికొత్త మహీంద్రా థార్ రాక్స్ కారును మంగళ వారం ఎన్ఆర్ఐ, ఐటీ కంపెనీ నిర్వాహకులు పెమ్మసాని రవి శంకర్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ రఘురాం రెడ్డి, పయనీర్ గ్రూప్ చైర్మన్ చుక్కపల్లి రమేష్ సంయుక్తంగా నగర మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని రవి శంకర్ మాట్లాడుతూ ఎస్‌యువి శ్రేణిలో ప్రవేశపెట్టిన థార్ రాక్స్ కారు పెట్రోల్, డీజిల్ వేరియంట్‌లో లభిస్తుంది అన్నారు. 5 స్పీడ్ ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్‌మిషన్లో వినియోగదారులకు అందుబాటులో ఉంచినట్లు వివరిం చారు. చుక్కపల్లి రమేష్ మాట్లా డుతూ ఈ కారులో 6 ఎయిర్ బ్యాగ్స్, 360 డిగ్రీస్ సరౌండ్ వ్యూ సిస్టమ్, వైర్లెస్ ఛార్జింగ్ ఇటువంటి మరెన్నో అద్భుతమైన ఫీచర్స్‌తో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటు లోకి తెచ్చారని తెలియజేశారు. కారు ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.12.99 లక్షలుగా ఉన్నట్లు పేర్కొ న్నారు. డైరెక్టర్, సీఈవో, ఇతర షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, గుజ్జనగుండ్ల, డోరు నెం.1-3-66రు కాపురస్తులు (లేటు) షేక్ ఆదం షఫీ గారి భార్య షేక్ మస్తాన్ బీ (సెల్: 93817 50896). నా భర్తగారైన షేక్ ఆదం షఫీ గారి పేరిటకు రిజిష్టరు కాబడిన పార్టిషన్ దస్తావేజు నెం.2626/1998 ఒరిజినల్‌ను ది.04-09-2024న నా ఇంటి వద్ద నుండి పట్టాభిపురం సెంటర్‌కు ఆటోలో జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా పోగొట్టు కున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని 2023-24కు గాను ప్రకటించిన వివిధ అవార్డులకు అర్హులైన పర్యాటక సంబంధిత రంగాల నుంచి దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ వారు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా టూరిజం అధికారి ఎ.రమ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగానే మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులను ఏపీ టూరిజం వెబ్‌సైట్ www.aptourism.gov.in నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని, పూర్తి చేసిన వాటిని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడలో ఈ నెల 22వ తేదీ లోపు అందజేయాలని కోరారు. ఈ నెల 27న అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు నడుం బిగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ సందర్భంగా పాఠశాల అసెంబ్లీలో స్వచ్ఛత ప్రతిజ్ఞ విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ ఎంహెచ్ఓ జె.రామారావు, ఎస్ఎస్ అయ్యాజ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతిఒక్క విద్యార్థి నడుంబిగించాలని, ప్రపంచ దేశాలన్నీ శుభ్రంగా ఉన్నాయంటే దానికి కారణం ఆ దేశ ప్రజలు దాన్ని పరిశుభ్రంగా ఉంచడమేనని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ ఖాసిం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పరిశుభ్రత పాటించాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బంది అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కోర్ తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

Gr.& 1 floor, Sri Narayana Bhavan, Saibaba Street, Dabagardens, D.NO.31-31-21 Visakhapatnam-530020

NOTICE UNDER SEC. 17 OF SECURITIZATION ACT R/W PROVISONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMENED FROM TIME TO TIME

CASE No. APPEAL No. 2 /2020

Between:

Thota Lakshmi @Lakshamma ....Appellant

And

Canara bank (syndicate bank) represented by its Branch Manager and another. ....Respondents

To:

R-2:Byra Sreenivasa Rao,S/o.Byra Kotiah aged about 51years, D.No.36-16-1,Purushotama Patnam, Post Chilakaluripet Mandal, SRo Chilakaluripeta Guntur Dt, Andhra Pradesh-522616.

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED SHOULD NOT BE GRANTED

An application under Sec.30 of the RDDB & FI ACT 1993 has been filed before this tribunal show cause to why the relief prayed for should not be granted. You are required to file reply, and counter if any in your defence in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on 29-10-2024 at 10.30A.M. failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of reply to the SA to the Counsel for the applicant.Given under my hand and the seal of this Tribunal on this 10th day of September, 2024.

Assistant Registrar Debts Recovery Tribunal, Visakhapatnam

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి(మం),చందానగర్, ఫ్లాట్ నెం:21 అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ నివాసి అయిన కొమ్ముల శ్రీనివాసరావు గారి భార్య కొమ్ముల ప్రసన్నలక్ష్మి గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్షయింటు తల్లిగారైన హైదరాబాదు జిల్లా,మారేడుపల్లి(మం),సీతాఫల్ మండి డోర్ నెం:11-1-196 కాపురస్తురాలు అయిన తలారి (లేటు) విశలోరావు గారి భార్య తలారి రజనీదేవి గారు మంచి వ్యక్తత తోను, మంచి తెలివితేటలతోను ది.12-03-2023 తేది తనకుచెందిన ఆస్తులను వీలునామా వ్రాయించి నారు. దరిమిలా ది.16-03-2023వ తేది నా క్షయింటు తల్లిగారైన తలారి రజనీదేవి గారు మరణించినారు. పైన తెలిపిన వీలునామా మాత్రమే మా తల్లి గారు వ్రాసిన చిట్టచివరి వీలునామా అయివున్నది. తలారి రజినీ దేవిగారు మరణించిన తరువాత ఆమె వ్రాసిన వీలునామా ప్రకారం వీలునామా మూలోని గుంటూరు జిల్లా, తెనాలి డివిజన్, తాడేపల్లి(మ), కొలనుకొండ గ్రామంలోని య. 1.27 సెంట్లు దాఖలా వ్యవసాయ భూమి నా క్షయింటుకు సంక్రమించియున్నది. నాటినుండి నా క్షయింటు సదరు ఆస్తిని సంపూర్ణ హక్కు భుక్త ములతో అనుభవించుచున్నది. నా క్షయింటు తన భూమిని రెవిన్యూ రికార్డునందు నమోదు చేయుటకు కొనుటకు పట్టాదారు పాసుపుస్త కము మరియు టైటిల్ డీడ్ బుక్ పొందుటకు తాడే పల్లి తహసీల్దారు గారి కార్యాలయము నందు దరఖాస్తు చేసుకొని యునారు. నాక్షయింటు పేరు రెవిన్యూరికార్డు నందు మార్పు చేయుటకు ఎవరికయినా ఏవిధ మయిన అభ్యంతరములుగాని, క్లెయిములు గాని, వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోగా మమ్ములను గాని, నాక్షయింటును గాని లిఖిత పూర్వకముగా సంప్రదించగలరు. గడువు తీరిన పిమ్మట వచ్చిన అభ్యంతరాలు పరిశీలించబడవు.

షెడ్యూలు:గుంటూరుజిల్లా,తెనాలి డివిజన్, తాడేపల్లి (మం),కొలనుకొండ గ్రామం. ఖాతా నెం:168 లోని సర్వే నెం:2-1, 2-2ఏ మరియు 2-3బి2 లోని య. 1.27సెంట్ల వ్యవసాయ భూమికి హద్దులు: తూర్పు:పెద్దిబుడివారి కరకట్ట,దక్షిణం:గోపు నాగరాజేష్ గారి భూమి, ఉత్తరం: జన చైతన్య వారి భూమి, పడమర:పొలిమేర డొంక పంట కాలువహద్దు.

K. ANURADHA, Advocate
#1st, Floor, 26-7-12, Garikapati Vari Vidhi, Gandhi Nagar, Vijayawada - 520 003.

స్వచ్ఛత సంస్కృతిలో భాగస్వాములవ్వాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: మన సంస్కారంలో, స్వభావంలో స్వచ్ఛత వెల్లివిరియాలని స్వచ్ఛత జీవన విధానంగా మారి జిల్లా ప్రజల సంస్కృతిలో భాగం కావాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చదలవాడ అరబిందబాబుతో కలిసి మంగళవారం స్వచ్ఛతా హి సేవ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పల్నాడు బస్టాండ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 'స్వచ్ఛతా హి సేవ' పథకంలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. మూడు విభాగాలుగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, డీఎంహెచ్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

100 రోజుల కార్యాచరణ నివేదిక అందజేయాలి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి నివేదికలను మంగళవారం సాయంత్రంలోపల అందచేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరములో జిల్లాలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబందించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలు, పురోగతిపై వివిధ శాఖలతో సమీక్షించారు. ఆయా శాఖల ప్రధాన అధికారులు నిర్దేశించిన పనులును పూర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, సి.పి.ఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొనారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక శాఖా గ్రంథాలయాన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం సందర్శించారు. గ్రంథాలయ అధికారి పులిబండ్ల వేణుగోపి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికీ సాద రంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రంథాలయం ఎదుర్కొంటున్న ఆక్రమణల గురించి గ్రంథాలయ అధి కారి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఎస్సైను పిలిపించి అక్రమణలు తొలిగించాలని ఆదేశించారు. దుర్గిలో ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలకు విచ్చేసిన అనంతరం ఎమ్మెల్యే గ్రంథాలయాన్ని సందర్శించారు.

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఎన్.ఎస్.పి. కాలనీ గ్రౌండ్ నందు వినుకొండ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవం బ్రహ్మశ్రీ కడియాల ఆంజనేయ శాస్త్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 5:30గంటలకు ప్రారంభించారు. లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మక్కెనను ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నసంతర్పణ పూజలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీరాంజనేయరెడ్డి, డి.కొండచారి, రెడ్డి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ గదిలో విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని హార్డ్ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ఉన్నత పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న తొమ్మిదో తరగతి విద్యార్థిని పల్లపు జయలక్ష్మి(14) మంగళవారం హాస్టల్ గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి స్వగ్రామం రొంపిచర్ల మండలం వడ్లమూడి వారి పాలెం.

స్వచ్ఛతా హీ సేవ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ రవికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి అక్టోబర్ 1వ తేది వరకు 15 రోజుల పాటు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. దీనిలో భాగంగా శానిటేషన్, అవేర్నెస్ ప్రోగ్రామ్స్, స్కూల్స్, అంగన్‌వాడీ పిల్లలకి అవగాహన కల్పించడం, తడి చెత్త, పొడి చెత్త గురించి ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించడం, అలాగే కాలువల్లో పూడికలు తీయటం, చెత్తకుప్పలను గ్రామ ప్రజల సహకారంతో శ్రమదానం చేసి శుభ్రంగా ఉండేటట్లుగా చర్యలు తీసుకోవడం జరిగింది. విషజ్వరాలు, అంటువ్యాధులు రాకుండా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, డీడబ్లూఎస్‌సీ కన్సల్టెంట్ పల్నాడు జిల్లా రమేష్, మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ఐటీసీ అసిస్ట్ శ్రీనివాసరావు, హనుమంతరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల మండలం ఎత్తిపోతల లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రాగిపాటి నాగమల్లేశ్వరికి జాతీయ పురస్కారం లభించింది. తిరుపతిలో కలాం విజన్, యువతేజం ట్రస్టు ఆధ్వర్యంలో విశ్వం కళాశాలలో ఆచార్య దేవోభవా జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనువడు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, ద్రావిడ విశ్వావిద్యాలయం మాజీ వీసీ కనకాల రత్తయ్య,యువ తేజం చైర్మన్ కరీముల్లా చేతుల మీదుగా నాగమల్లేశ్వరి అవార్డును అందుకున్నారు. జాతీయ పురస్కారం పొందిన ఉపాధ్యాయురాలు నాగమల్లేశ్వరి ని మంగళవారం హెచ్ఎం దుర్గాభవాని, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-మాచర్ల: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ సీతారామ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం కమిటీ సభ్యుడు ఓరుగంటి పురుషోత్తం మాట్లాడుతూ ఏటా వినాయక చవితి పండుగకు డాన్స్ పోటీలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 25 టీములు పాల్గొన్నారు. భరత నాట్యం, కూచిపూడి నృత్యాల ప్రదర్శన, సినిమా పాటలకు డాన్స్ ప్రదర్శన భక్తులను అలరించిందన్నారు. మొదటి బహుమతి రూ5 వేలు శ్రీ కృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, రెండవ బహుమతి రూ 3వేలు కృష్ణవేణి కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటరామయ్య, మూడో బహుమతిరూ 2వేలు శ్రీ కృష్ణ ఆర్థోపెడిక్ డాక్టర్ హరికృష్ణ అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వాసవి దత్, నాగరాజు, భార్గవ్, చంద్ర పట్ల సాయి, పులక సాయి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-నరసరావుపేట: కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో విశ్వ కర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవాలు

విశాలాంధ్ర - కారంచేడు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ పక్షోత్సవాలలో శానిటేషన్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని తడి పొడి చెత్తను గ్రామాలలో వేరువేరుగా సేకరించి ఎస్ డబ్ల్యూ యు పి సి షెడ్లకు తరలించాలని సైడ్ కాలువల పూడికలు తీయటం, గ్రామాలలో రోడ్ల వెంబడి చెత్త కుప్పలను తొలగించడం, త్రాగునీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. అన్ని గ్రామాలలో మానవహారాలను నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మస్తాన్ జానీ, మోదీన్సా, బాలు నాయక్, బత్తుల హరి, కటికల బాలకృష్ణ, విప్పర్ల ఆంజనేయులు, ఒప్పిచర్ల సర్పంచి పుష్పావతి, బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాలను ఈవోపీఆర్డి సత్య ప్రసాద్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు పర్యవేక్షించారు.

విశాలాంధ్ర-వినుకొండ: స్వచ్ఛతాహి సేవ 2024 భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, ఏఈ దేవిక, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పంచాయతీ కార్యదర్శు లకు, సర్పంచులకు, అధికారులకు స్వచ్ఛత అవగాహన కల్పించారు. అనంతరం మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈవోపీఆర్డి సుందర్ రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మీకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించి ఫొటోస్, వీడియోని అప్లోడ్ చేయాలని, లేకుంటే చర్యలు తీసుకుంటమని అన్నారు. ఎంఆర్సి ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, తెనాలి వారి తరుపున బ్రాంచ్ మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియచేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని గుంటూరుసిటీ, 1/17 బ్రాడీపేట కాపురస్తులు పరదేశి సాంబశివరావుగారి కుమారుడు శ్రీకాంత్ గారు తనఖాగా వుంచి ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించినారు. షెడ్యూలు ఆస్తి సదరు శ్రీకాంత్ గారికి దఖలు దస్తావేజు నెం.67641/2024 ది.22-06-2024న రిజిష్టర్ దఖలు ద్వారా పరదేశి రమణ ద్వారా పొంది అట్టి ఆస్థిపై నా క్లయింటు వారి వద్ద నుంచి ఋణ సౌకర్యంను అభ్యర్థించగా, నా క్లయింటు ఋణము మంజూరుచేసి వున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, కోర్టు జప్తులు, తనఖాలు, ఇతర క్లయిములు వగైరాలు వున్నయెడల నాకుగాని, నా క్లయింటుకు గాని ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులు లోగా లిఖితపూర్వకంగా వ్రాతపూర్వకమైన ఆధారాలతో క్రింద చిరునామాలో సంప్రదించవలెను. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు వగైరాలు నాక్లయింటు హక్కులను మరియు షెడ్యూలుఆస్తిని బైండుచేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి॥ & సబ్.డి. యిలాకా గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, బ్రాడీపేట, 1/17వ లైను నందలి మున్సిపల్ పాత వార్డు నెం. 2రు, కొత్త వార్డు నెం.5 రు, బ్లాకు నెం.6 రు, టౌన్ సర్వే నెం. 386రు. యు.0.24028చ.అ.లు మింజుమలె చ.గ.89లు స్థలము, యిందలి మున్సిపల్ అసిస్మెంటు నెం.8524రు. మున్సిపల్ డోరు నెం.5-20-21రు గల ఆర్.సి.సి డాబా యిల్లునకు **హద్దులు. తూర్పు:** కె.వి.దేవరాయలు గారి డాబా యింటి గోడ హద్దు, అ.35-6లు, **దక్షిణం:** మున్సిపల్ కార్పోరేషన్ వారి రోడ్డు హద్దు,అ.22-6లు, **పడమర:** గుండు మహాలక్ష్మమ్మ గారి డాబా యిల్లు స్తలం హద్దు, అ.35-6లు, **ఉత్తరం:** దగ్గుపాటి రంగారావు గారి ప్రహారీ గోడ హద్దు,అ.22-6లు.యీ హద్దుల మధ్య గల చ.గ.89లు లేక చ.మీ.74.41ర్లు ఖాళీ స్థలము యిందలి ఆర్.సి.సి డాబా యిల్లు యావద్విశిష్టములతో సహా.

కె. హరికృష్ణ, అడ్వకేట్,
డోర్ నెం.22-7-15, కొత్త పేట, తెనాలి, సెల్: 9440751659

CHANGE OF NAME

I, **GOGIREDDI JHANSI LAKSHMI** (Old Name), W/o. **Peram Tirumala Vijaya Bhaskar Reddy**, Resident of Door No. 123-16-575, Flat No.404, Sri Venkateswara Platinum, Jayanthi Nagar 1st Line, JKC College Road, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as **GOGIREDDY JHANSI LAKSHMI** (New Name) W/o. **Peram Tirumala Vijaya Bhaskar Reddy**. Hereafter my name is known as **GOGIREDDY JHANSI LAKSHMI** (New Name) W/o. **Peram Tirumala Vijaya Bhaskar Reddy**.

ప్రకటన

మా క్లయింట్ ప్రస్తుత నివాసి పల్నాడు జిల్లా, వినుకొండ మండలం, వినుకొండ పట్టణ కాపురస్తురాలు **యల్లాప్రగడ శివ శంకర భగవానులు గారి కుమార్తె నీరజ సెల్ : 9441129304** ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

వినుకొండ ఎస్.ఆర్.ఓ నందు మా క్లైంట్ యల్లాప్రగడ నీరజ పేరున రిజిస్టర్ కాబడిన విక్రయ **దస్తావేజు** ద. నెం. **280/2005, తేదీ:10-02-2005**ను మా క్లైంట్ జిరాక్స్ తీయించు నిమిత్తం **09-09-2024**న వినుకొండ లోని ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వెళుతుండగా కవర్ లోని సదరు దస్తావేజు ఎక్కడో జారీ పడిపోయినది. తదుపరి ఈ దస్తావేజు కొరకు వెతికినను కనిపించలేదు. ఈ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల పై తెలిపిన నా అడ్రస్కు కానీ, లేక అడ్వకేట్ గారి అడ్రస్కు గాని తెలియజేయగలరు.

షేక్. సిద్దయ్య, బిఎ, బి ఎల్, అడ్వకేట్,
రైల్వే స్టేషన్ రోడ్డు, వినుకొండ టౌన్,
పల్నాడు జిల్లా.
సెల్:9948452279

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

ఓ.యస్.నెం. 145/2021

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడ
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి - వాది
ఎదిరి
గంగిదేవి నరశింహులు మరి ఒకరు -- ప్రతివాదులు
టు :
2వ ప్రతివాది : తమ్మిశెట్టి కాశమ్మ, భర్త కృష్ణ
డోర్.నెం. 19-41, డబ్బాసెంటర్,
వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడ, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని మీరు బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారీ అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావాసమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా.. పై కోర్టునందు వాయిదా ది. 26-09-2024న అయి ఉన్నది. ఆ రోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని ఉదయం 10.30 ని॥లకు పై కోర్టునందు హాజరై మీకు గల అక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 26-09-2024

చాగంటి వీరాంజనేయ చౌదరి
వాది తరపు న్యాయవాది, వినుకొండ
సెల్ : 98480 21892

నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల ఆధ్వర్యంలో కొత్తపేట, దొడ్డపనేని ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. సంవత్సరానికి రెండు సార్లు ఈ టాబ్లెట్లు తప్పక వేసుకోవాలని వీటి వలన చిన్న ప్రేవులలో ఉన్న నులిపురుగులను నివారించవచ్చని తెలిపారు. భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రాజ్యలక్ష్మి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి, దాసరి విజయకుమారి, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి జవ్వాజి లక్ష్మీతులసి, జంషద్ బేగం, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు సరకులు పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : ఆర్ఎన్ చర్చి ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం లంక గ్రామం చంతమోటు గ్రామంలో వరదల వలన ఇబ్బంది పడుతున్న 50 మంది వరద బాధితులకు పల్లె శ్రామ్యుల్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఇలాంటి విపత్తుకరమైన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా బాధితులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రోహి, ఝాన్సీరాణి, జెహిర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆపన్నహస్తం

విశాలాంధ్ర-తాడేపల్లి : వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల ఆధ్వర్యంలో తెలుగు టెలివిజన్ డిజిటల్, ఓటీటీ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రతినిధులు రూ.5 లక్షలు అందజేశారు. గన్నవరం నియోజకవర్గానికి చెందిన తమ్మిన సత్యనారాయణ ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి రూ.10,116 అందజేశారు. మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన పలివేటి విజయలక్ష్మి రూ.5 వేలు అందజేశారు.

పెమ్మసాని చొరవతో గుంటూరులో స్పెషల్ ఆఫీసర్ పర్యటన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంటూరు జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, గండిపడ్డ డ్రైన్లు, వాగులు, గుంటూరు ఛానల్ పరివాహక ప్రాంతాలపై కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టి సారించారు. మరోసారి ఇలాంటి వరద నష్టం జరగకుండా అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. రూ.808 కోట్ల ప్రతిపాదనలతో కూడిన అంచనాలతో గుంటూరు ఛానల్ అభివృద్ధికి గాను చేపట్టాల్సిన పనులపై తొలి అడుగు వేశారు. జిల్లాలోని గుంటూరు ఛానల్, బుడంపాడు, పీకల వాగు, గుంటూరు నల్లా డ్రైన్, అనంతవరప్పాడు, 0- 75 కి.మీ.ల పరిధిలోని కృష్ణా వెస్ట్రన్ డెల్టా బేసిన్‌లో గల కెనాల్స్ ఆధునీకరణ, విస్తరణ పనులకు గాను పెమ్మసాని శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ఢిల్లీ నుంచి ప్రత్యేక అధికారిగా కెఆర్ఎస్ కృష్ణమ నాయుడును ప్రత్యేక పరిశీలన నిమిత్తం గుంటూరుకు పంపారు. కాగా ఆయా ప్రాంతాలలో మంగళవారం ఆయన పర్యటించారు. కెనాల్ బండ్స్‌తో పాటు ఆధునీకరణ, విస్తరణ పనులలో భాగంగా అనుసంధానంగా పారుతున్న పలు కాలువలు, డ్రైన్ల పారుదల పరిస్థితులను కూడా సంబంధిత అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు.

గుంటూరు నల్లాలో కలుస్తున్న పీకల వాగు డ్రైన్

గుంటూరు నుంచి విడుదలవుతున్న మురుగునీరు పీకల వాగు గుండా గుంటూరు నల్లా డ్రైన్‌లో కలుస్తున్న పలు ప్రాంతాలను స్పెషల్ ఆఫీసర్ కృష్ణమ నాయుడు పరిశీలించారు. వరదల కారణంగా ఓవర్ ఫ్లో ద్వారా డ్రైన్లు గుంటూరు ఛానల్లో కలిశాయని అధికారులు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. అనంతవరప్పాడు, గార పాడు, బుడంపాడు తదితర ప్రాంతాల్లో పర్యటించిన క్రమంలో నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కెనాల్స్‌కు గండ్లు, డ్రైన్లకు గండి పడి వరద నీరు పంట పొలాల్లో చేరాయని, తద్వారా పంట నాశనం అవడమే గాక తాము పూర్తిగా నష్టపోయామని

గుంటూరు ఛానల్ ఆధునీకరణ, విస్తరణ పనులకు చర్యలు

రైతులు ఈ సందర్భంగా ఆయనకు తెలియజేశారు.

ఆధునీకరణ, విస్తరణ

గుంటూరు ఛానల్‌ను ఆధునికరించి విస్తరణ చేపడితే మరోసారి ఈ స్థాయి వరదలు వచ్చినా వరద ముంపు ప్రమాదం జరక్కుండా చేయాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ, విస్తరణ పనులను ఎక్కడ నుంచి ఎక్కడ వరకు, ఏపీ ప్రాంతాల్లో ఎలా ప్రారంభించాలి అన్న అంశాలపై అధికారులతో మాట్లాడారు. సాధ్యాసాధ్యాలను గురించి తెలుసుకున్నారు. అలాగే నల్లమడ డ్రైన్ ఆధునీకరణ, విస్తరణ పనుల పైనా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడటంతో పాటు ఆధునీకరణలో భాగంగా భూసేకరణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరల్డ్ బ్యాంక్, నాబార్డ్ తదితర సంస్థల ద్వారా నిధుల సేకరణకు గల అవకాశ మార్గాలను అన్వేషించి త్వరలోనే గుంటూరు ఛానల్, నల్లమడ డ్రైన్, గుంటూరు నల్లా డ్రైన్ ఆధునీకరణ, విస్తరణ పనులను చేపట్టే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా కృష్ణమ నాయుడు తెలియజేశారు.

ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛత కోసం పాటుపడాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ కార్యాలయాన్ని అందంగా, పరిశుభ్రంగా ఉంచడంలో ఉద్యోగులందరూ స్వచ్ఛత దిశగా కొంత సమయాన్ని కేటాయించుకోవాలని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి సూచించారు. స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవంలో భాగంగా మంగళవారం గుంటూరు కన్నవారితోట సెంట్రల్ జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వచ్ఛత శపథం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చేసిన శపథానికి తగినట్లుగా ప్రతి ఉద్యోగి స్వచ్ఛత అవగాహన, చైతన్య ప్రచారాలు చేపట్టాలన్నారు. పక్షోత్సవంలో భాగంగా ఉపయోగం లేని వేలాది ఫైళ్లు, వస్తు సామాగ్రిని తరలించాలని, కార్యాలయంలో దుమ్ము, ధూళి లేకుండా ఉద్యోగులు ఎవరి విభాగాలను వారే స్వయంగా శుభ్రపరచుకోవాలని సూచించారు. పరిశుభ్రత అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, ఇది ఒక మహాయజ్ఞం లాంటిదన్నారు. పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం దక్కుతుందని, మంచి ఆలోచనలు, భావాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల చేత కమిషనర్ నరసింహారెడ్డి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారులు బి.లక్ష్మీనారాయణ, ఎం.నాగరాజు, బి.రవికుమార్, వి.సచ్చిదానంద సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, టివిజికే మూర్తి, యుగంధర్, నవీన్ రాజు, సురేష్, కాకర్ల తదితరులు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక యానాది కాలనీ స్కూల్ సెంటర్ నందు పెరియార్ రామస్వామి నాయకర్ 145వ జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ రామస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన జీఆర్ భగత్‌సింగ్, పీవీ రమణయ్య, నల్లపు నీలాంబరం, విప్పర్ల ముత్తయ్య, పెనుమాక రమాదేవి, చింతా రాంప్రసాద్, వర్ధన్ యాదవ్, బ్రహ్మయ్య, వీరయ్య, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హై సేవ-2024 కార్యక్రమంలో భాగముగా మొదటి రోజున స్వచ్ఛత హై సేవ అవగాహన ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ప్రారంభించిన చైర్మన్ రఫాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను చెత్తను పరిశుభ్రం చేసుకోవటం ద్వారా స్వచ్ఛ భారత్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, వార్డు కౌన్సిలర్లు,శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

19న కమ్యూట్ ఆన్ సైకిల్ డే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వచ్ఛత హి సేవాలో భాగంగా గురువారం నిర్వహించే కమ్యూట్ ఆన్ సైకిల్ డే ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు తమ దినచర్యలో కేవలం సైకిల్ మాత్రమే వినియోగించి కార్యక్రమ విజయవంతంలో భాగస్వాములు కావాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవాలో భాగంగా అక్టోబర్ 2 వరకు ప్రతి రోజు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ఒక ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని, దీనిలో భాగంగా ఈ నెల 19న కమ్యూట్ ఆన్ సైకిల్ డే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది మోటార్ వాహనాలు కాకుండా సైకిల్ మీద మాత్రమే విధులకు హాజరవుతారన్నారు. వాతావరణ, శబ్ద, వాయు కాలుష్య నివారణ కోసం అన్ని స్థాయిలలోని నగర ప్రజలు కూడా తమ రోజువారీ కార్యకలాపాలకు గురువారం సైకిల్ మాత్రమే వినియోగించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడపాలి : నిర్మల

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నుంచి నూతన మద్యం పాలసీని ప్రకటిస్తున్నట్లు అందు కోసం ఈనెల 17న మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నా నేపథ్యంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడపాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల అన్నారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ లైసెన్సు విధానంలో ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సు ఫీజుల ద్వారా ప్రభుత్వానికి రూ.2000 కోట్లు ఆదాయం వస్తున్నట్లు కథనాలు వస్తున్నాయని, మద్యం పాలసీని రూపొందించడంలో ప్రభుత్వ లక్ష్యం ఏమిటో స్పష్టంగా ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విక్రయించిన మద్యం బ్రాండ్లతో చాలామంది చనిపోయారని, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూటమి పార్టీలు ప్రచారం చేశాయని గుర్తు చేశారు. విచ్చలవిడిగా మద్యాన్ని అమ్మడం వల్ల సామాన్య ప్రజల జీవితాలు ఛిద్రమవుతున్నాయని, నేరాలు పెరుగుదలకు కూడా మద్యమే కారణమని అన్నారు. మద్యం విక్రయాలను అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దుకాణాలు నిర్వహించాలని, అక్రమ అమ్మకాలను నిరోధించాలని, మద్యపానం వల్ల చనిపోయిన వారి బాధిత కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.

కార్మిక శాఖ కోర్టును ఆశ్రయిస్తాం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేడిద బాబురావు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మేడిద బాబురావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు మాట్లాడుతూ గాంధీ పార్కు సెక్యూరిటీ గార్డ్స్ టెండర్‌ను దక్కించుకున్న సేవా సుప్రీం ఏజెన్సీ 14 మంది సెక్యూరిటీ గార్డులను నియమించిందని, అయితే వారికి కనీస వేతనం రూ.15 వేలు ఉండగా ఏజెన్సీ రూ.10 వేలు మాత్రమే జీతంగా ఇస్తుందన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ పార్క్ వర్క్ ఔట్‌సోర్సింగ్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విజేతలు



విశాలాంధ్ర-దాచేపల్లి: విశాఖ ఉక్కు నగరంలో తాజాగా జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో తంగెడ భవ్య డీఏవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలువురు విజేతలుగా నిలిచారు. అండర్ 17 కబడ్డీ, వాలీబాల్ తదితర ఆటల్లో ఈ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు సాధించారు. దాంతో వారందరినీ మంగళవారం ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు, భవ్య సిమెంట్ కర్మాగారం ఎండీ వెంకటరాజు, యూనిట్ హెడ్ బాబా ఫక్రుద్దీన్, పీడీ మర్రి కొండలు, ఉపాధ్యాయులు అభినందించారు.

లింకు దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటి, పాత గుంటూరు, అంకమ్మగుడి బజారు, డోరు నెం. 16-28-143రు నివాసి పగడాల చలపతిరావు గారి కుమారుడు పగడాల సత్యనారాయణ (సెల్: 9985544585) అను నేను నా పేరిట పాత గుంటూరు, క్రీస్టియన్‌పేట టియన్ నెం.337 నందలి ఆర్‌సిసి డాబా యింటికి సంబంధించిన విక్రయ దస్తావేజు నెం.8456/2011 యొక్క లింకు దస్తావేజులు అయిన ద.నెం.170/1985 మరియు ద.నెం.4942/1983 ఒరిజినల్సను ది.31-08-2024న గుంటూరు రిజిష్ట్రారు ఆఫీసు ఎదురు జిరాక్స్ తీసుకొని బైక్ పై ఏ.టి.అగ్రహారం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

IN THE COURT OF THE HON'BLE II Addl. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MEDCHAL

O.S No. 400 OF 2022

Between:

M/s YORK CRANES ...Plaintiff

And

M/s UNITECH ENGINEERING WORKS & Anr, ...Defendant

To,

1. M/s Unitech Engineering Works, Office @ 1-728,A29, Near Railways, Station Mangalagiri, Guntur, Andhra Pradesh 522503, Rep. by its Proprietor Baji Khan Pathan

...DEFENDANT NO.1

2. Mr. Baji Khan Pathan, S/o Not known to the Plaintiff Office @ 1-728,A29, Near Railways, Station Mangalagiri, Guntur, Andhra Pradesh 522503

... Defendant no.2

Sir,

Please take notice that the above-named plaintiff had filed suit for **RECOVERY.** When the matter came up for consideration the Hon'ble Court was pleased to direct the Plaintiff to issue service of notice through Paper Publication to you i.e, Defendant no.1 and 2 in the present suit and posted the matter for your appearance on **25-09-2024** at **10.30 A.M.** before the abovementioned Court, either in person or through your Counsel. If you fail to appear on the above date in the above court the matter will be heard as per law.

(By order of the Court)

D. MADHAVA RAO
G. VINAYA BHUSHAN
ASHISH MALATHKER, Advocates
DMR LAW CHAMBERS
#41, ISHAQ COLONY, WELLINGTON ROAD, SECUNDERABAD -500015
+91 9885807544

పత్తి రైతులను ఆదుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నియోజవర్గ పరిధిలోని పెదకూర పాడు, క్రోసూరు, అమరావతి, అచ్చంపేట మండలాలలో కృష్ణానది పరివాహ ప్రాంతంలో పత్తి రైతులు కుదేల య్యారని పెదకూరపాడు నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటీ శ్రీనివాసరావు అన్నారు. పెదకూరపాడులో రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులకు, రైతు సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు సుభాని మాట్లాడుతూ ఇప్పటికే పత్తి కౌలు రైతులు ఎకరానికి రూ.50 వేలు పెట్టుబడి పెట్టి కురిసిన వర్షాల కారణంగా నష్టం జరిగిందని అధికారు లు కొంత పొలం నష్ట అంచనా వేసినప్పటికీ పత్తి చేలు వడబడిపోయి ఆకు పూత పింద రాలిపోవడంతో రైతులు కోలుకునే పరిస్థితి లేదన్నారు. ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మలినేని బసవయ్య, చిర్రా సాంబిరెడ్డి, సబ్జాన్ మస్తాన్‌వలి, సీపీఐ నాయకులు కడియాల శ్రీనివాసరావు, ఎస్‌కె నాగులమీర, తాళ్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-మంగళగిరి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన బాధితుల సహాయార్థం ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి కాకుమాను జొజ్జప్ప, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్యకి రూ.10 వేలు మంగళవారం మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దేవర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భరతమాతకు సేవే మన కర్తవ్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహాత్మా గాంధీ కేవలం భారతదేశ స్వాతంత్ర్యం కోసమే కాకుండా స్వచ్ఛత, అభివృద్ధిని ఆకాంక్షించారని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కె.విజ యలక్ష్మీ అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకుని డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రాంగణంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి నేను శుభ్రతకు కట్టుబడి ఉంటానని.. నేను సంవత్సరానికి 100 గంటలు, వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పని చేస్తాని.. నేను, నా కుటుంబం, నా ప్రాంతం, నా ఊరు, నా కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుతానని.. పరిశుభ్రత వైపు నేను వేసే ప్రతి అడుగు..నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని..నా భారతదేశాన్ని పరిశుభ్రంగా మార్చడంలో సహాయపడతానని నేను నమ్ముతున్నాను అని కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, సిబ్బంది చేత ప్రమాణం చేయించారు. ఆమె మాట్లా డుతూ దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్య త అన్నారు. భారత మాతకు సేవ చేయడం మన కర్తవ్య మని పేర్కొన్నారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్. శ్రావణ్ బాబు, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ లక్ష్మా నాయక్, డాక్టర్ ప్రియాంక, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం, డెమో జయప్రసాద్, అసిస్టెంట్ మలేరియా అధికారులు, సబ్ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం

విశాలాంధ్ర-తాడేపల్లి : భారీ వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రా నిక్స్ శాఖల మంత్రి నారా లోకే ష్‌ను పలువురు ప్రముఖులు, వివిధ సంస్థల నిర్వాహకులు కలిసి విరాళాలు అందజేశారు. ఎస్వీ యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీ సీహెచ్ అప్పా రావు, రిజిస్ట్రార్ ఎం.భూపతి నాయుడు నేతృ త్వంలో బోధన, బోధనేతర సిబ్బంది, ఉపాధ్యాయ, శాశ్వత ఉద్యోగులు, టైం స్కేల్ ఉద్యోగులు, ఎన్ఎమ్ ఆర్ ఉద్యో గులు, టీచింగ్ అసిస్టెంట్స్, పెన్షనర్లు కలిపి రూ.47,46,380 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రవినాయుడు పాల్గొన్నారు. ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది ఆధ్వర్యంలో విజయ వాడ ముంపు ప్రాంతాల్లో రెండు వేల మందికి అవసరమైన నిత్యావసర వస్తు వులు, బట్టలు పంపిణీ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రూ.5 లక్షల విరాళం అందజే శారు. అమలాపురా నికి చెందిన చెరుకూరి రామచంద్ర

లోకేష్‌కు విరాళాలు అందజేత

రావు రూ.5 లక్షల విరాళం అందజే శారు. హైదరాబా ద్‌కు చెందిన సునీత డిజైనర్ బొటిక్ నిర్వాహకురాలు ఎం.సునీత రూ.2.35 లక్షలు విరాళం అందజే శారు. గుంటూరుకు చెందిన శ్రీరంగ మెడి కల్ ఏజెన్సీ నిర్వాహకులు జి.రామస్వామి రూ.1,11,111 విరాళం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన పొట్లూరి సాయి నాగార్జున రూ.50 వేలు అందజేశారు. విజయ వాడ నిడమానూరుకు చెందిన లాల్‌బీ రూ.55,555 విరాళం అందజేశారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వారందరికీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-మంగళగిరి : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషాతో కలిసి మంగళవారం ప్రారంభించారు. నేతన్న సర్కిల్ వద్ద మానవహారం నిర్వ హించి అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం టిడ్కో సముదాయంలో పరిశుభ్రతపై మెగా డ్రైవ్ నిర్వహిం చారు. ప్రత్యేక డ్రోన్ యంత్రం సహాయంతో సోడియం హైపోక్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేశారు. చుట్టు పక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ మహాలక్ష్మిపతిరావు, డీఎల్‌డీఓ పద్మావతి, ఎంపీ హెచ్‌ఓ వెంకటేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గా రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారం పూడి అంకమ్మరావు, మాజీ కౌన్సిలర్ బట్టు శిదానందశాస్త్రి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు పాల్గొన్నారు.

ఎయిమ్స్ మీదుగా రాకపోకలకు అనుమతులివ్వండి: జనసేన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి పట్టణం నుంచి ఎయిమ్స్ మీదగా జాతీయ రహదారికి చేరుకునేందుకు ఉన్న రహదారిలో రాకపోకలకు అనుమతి ఇప్పించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. మంగళవారం ఉండవల్లిలో నిర్వ హించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వారు మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్‌ను కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. శాశ్వతంగా ఈ మార్గాన్ని మూసివేయడం వలన ప్రజలు అసౌకర్యాన్ని ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో మాట్లాడి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటానని అవసరమైతే తన సొంత ఖర్చులతో ఈ మార్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని లోకేష్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. చినకాకానిలో గుంటూరు ఛానల్‌కు పడిన గండిని పూడ్చి వేయించాలని కోరారు. ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు పోయేలా చర్యలు తీసుకోవాల న్నారు. అధికారులతో మాట్లాడి పరిష్కా రానికి తగు చర్యలు తీసుకుంటానని లోకేష్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎర్రబాలెం మాజీ అధ్యక్షులు కాపరౌతు సుందరయ్య, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ప్రధాన కార్యదర్శి బాణాలు నాగేశ్వరరావు, చినకాకాని గ్రామ అధ్యక్షులు లింగినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ హనుమంతరావు బాధ్యతలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: డీఎస్పీగా మెదరమెట్ల హనుమంతరావు మంగ ళవారం విధుల్లో చేరారు. 1991 ఎస్ఐ బ్యాచ్‌కి చెందిన ఈయన సత్తెనపల్లి, గుంటూరు కొత్తపేట, పెద్దకాకాని, నరసరావుపేట, పిడుగురాళ్ల స్టేషన్లలో ఎస్ఐగా పని చేశారు. సీఐగా గుంటూరు లాలాపేట, అమరావతి పిడుగురాళ్ల, నెల్లూరు జిల్లా గూడూరులో పని చేశారు. మూడేళ్ల క్రితం డీఎస్పీగా పదోన్నతి పొందిన ఈయన బదిలీపై ఇక్కడికొచ్చారు.

విజ్ఞాన్స్ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కేతేపల్లి గాయత్రికు తమ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'యాన్ ఎంపిరికల్ స్టడీ ఆన్ డీప్ లెర్నింగ్ బేస్డ్ ఎన్‌సెంబుల్ క్లాసిఫైర్స్ ఫర్ నెట్‌వర్క్ అనోమలీ డిటెక్షన్' అనే అంశంపై పరిశోధన చేసిందని తెలియజ సారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలోని మాజీ ప్రొఫెసర్ బి.ప్రేమామయుడు గైడ్‌గా వ్యవహరిం చారు. ఆమెను గాయత్రిను విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

గోతులమయంగా పొన్నెకల్లు రహదారి

విశాలాంధ్ర-తాడికొండ : అడ్డరోడ్డు-పొన్నెకల్లు ప్రధాన రహదారి గోతులమయంగా మారింది. రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ రహదారిలో ప్రయా ణించాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. కాస్తంత వర్షం వస్తే చాలు రహదారిపై నీరు చేరుతుంది. నీరు వెళ్లే మార్గం లేకుండా పోయింది. ఎక్కడికి అక్కడ గోతుల మయంగా రహదారి మారింది. ఎన్నిసార్లు రహదారి వేసిన కొద్ది మాసాల్లోని రహదారి శిధిలావస్థకు చేరుతుంది. నిత్యం వందలాది వాహనాలు వచ్చి పోతున్నాయి. రాజధానికి సమీపంలో పొన్నెకల్లు గ్రామం ఉండటంతో వాహనాల రద్దీ పెరిగింది. అధికారులు నిత్యం వచ్చి పోతున్నారే తప్ప రహదారి బాగోగులు పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోతులమయంగా ఉన్న పొన్నెకల్లు రహదారిని పునర్నిర్మించవలసిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

వైన్స్ షాపులో చోరీ కేసు ఛేదన

విశాలాంధ్ర-పొన్నూరు : మద్యం దుకాణంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. దుకాణంలో పని చేసే సందీప్ అనే వ్యక్తి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి అతన్ని అరెస్టు చేశారు. మంగళవారం ఎస్పీ సతీష్ కుమార్ గుంటూరు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి కేసును సంబంధించిన వివరాలు వెల్లడించారు. రూ.9,51,460 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తెనాలి డీఎస్పీ జనార్దన్ రావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన

ఉన్మాదులను ఉపేక్షించం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్ర హాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి హెచ్చరించారు. మంగళవారం ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక అరండల్‌పే టలో ఎన్టీఆర్ విగ్రహాన్ని కొంతమంది ఆకతాయిలు మద మెక్కి ధ్వంసం చేశారు. నిన్న ఓ పార్టీకి చెందిన వ్యక్తులు వినాయక విగ్రహం ఊరేగింపు చేశారు. ఇది వారు చేశారా లేక ఆకతాయి చేశారా అనేది దర్యాప్తులో తెలియాల్సి ఉంది. దీనికి బాధ్యులైన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఎన్టీఆర్ అంటేనే తెలుగుజాతి ఆత్మగౌరానికి ప్రతీక అని, అటువంటి ఎన్టీఆర్ విగ్రహం పైన దాడి జరి గింది అంటే ప్రతి తెలుగు వాడి మనోభావాలు కూడా దెబ్బ తింటున్నాయి. స్థానికంగా ఉన్న ప్రజలు, సిసి కెమెరాలు ద్వారా ఘటనకు కారణమైన వారి కోసం స్థానిక సిఐ నేతృ త్వంలో దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ అధ్యక్షులు పోపూరి నరేంద్ర, వజ్జా సూర్యం, ఉప్పుటూరి పేరయ్య, రామకృష్ణ, కసుకుర్తి హనుమంత రావు, తాళ్ళ వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడండి

పశ్చిమ నియోజకవర్గంలో రోజు రోజుకి ట్రాఫిక్ పెరిగిపో తున్నదని, దీనిని క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవా లని గుంటూరు పశ్చిమ ట్రాఫిక్ సిఐ సింగయ్యను ఎమ్మెల్యే ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో సిఐతో సమావేశం నిర్వహించి, అరండల్ పేట, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా పని చేయడం లేదని సిఐ దృష్టికి తీసుకుని వచ్చారు. చుట్టుగుంట సమీపంలోని విఐపి రోడ్డులో లారీలు తిరుగుతున్నాయని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చినదని పరిష్కార మార్గాలు చూడాలని ఎమ్మెల్యే కోరారు.

వరదలకు నిర్లక్ష్యం వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఇటీవల ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో వచ్చిన వరదలు రావటానికి ముందస్తు సమాచారం తెలిసినా కొంతమంది అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాపానికి లక్షలాది కుటుంబాలు కట్టుబట్టలతో నిలిచి ఆర్థికంగా నష్టపోయారని దీనికంతటికి ఆ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనపడిందని వారిపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని రాష్ట్ర పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదలపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయాలు చేసుకుంటూన్నారని దాంతో తాము అసలు ఏమి జరిగిందని తెలుసుకోవటానికి ఒక నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేయటం జరిగిందన్నారు. ఈ వరదలు పేదల జీవితాన్ని కోలుకోనంత దెబ్బతీసిందన్నారు. నగరంలో 64 డివిజన్లో 32 డివిజన్లు ప్రజానీకం వరదలు బారిన పడగా 65 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. భారీగా ఆస్తి నష్టం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీ అమరావతి ముప్పుకు గురవుతుందని బుడమేరు గేట్లు ఎత్తివేయటం జరిగిందని దాంతో వరదలు వచ్చాయని ఆరోపిస్తున్నారు. అధికార పక్షం గత జగన్ ప్రభుత్వం కాలువ పర్యవేక్షణ అనేది సక్రమంగా జరగలేదు కాబట్టి ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. ఈ రెండు ఆరోపణలు కూడా కొంత నిజాలు ఉండొచ్చు అయితే ఆ రోజు ఉదయం పూట 3 అడుగుల లోతు వరకే బుడమేరు గేటు దగ్గర నీళ్లు ఉన్నాయి, కానీ మధ్యాహ్నం 3 గంటలకల్లా దాదాపు 9,10, అడుగుల పైగా నీరు రావడం ఇంకొంతసేపు ఉంటే గేట్లు తన్నుకొని కూడా గేట్లు పైనుంచి కూడా వాటర్ రావడం జరుగుతుందని, అప్పటికే కవులూరు ప్రాంతానికి సంబంధించినటువంటి 5,6, గ్రామాల ప్రజలు వాళ్ళ పొలాలు మునిగిపోయాయని ఆందోళన చెందుతూ ఆ గేట్లు దగ్గరికి రావడం అదేవిధంగా దానికి ఇటు వైపు ఉన్నటువంటి ఆ గ్రామ ప్రజలు కూడా కొంతమంది సంబంధించి అక్కడికి రావటం అంటే ఇద్దరు పోటాపోటీగా వచ్చారు. అప్పటికే పొలాలు మునిగిపోతున్నాయి. కాబట్టి గేట్లు తెరవాలి అని చెప్పేసి అక్కడ స్థానికంగా జి.కొండూరు పోలీసులు అధికారులు, డీఈలు ఇతర అధికారులు వచ్చి గేట్లు తెరవడం జరిగింది. దాంతో వైయస్సార్ కాలనీ ప్రాంతానికి రాత్రి 2:30గంటల ప్రాంతంలో వరద ముంపు వచ్చింది. గేట్లు పగలు 3 గంటకు ఎత్తితే రాత్రి 2:30 గంటల వరకు నగరంలో ఉన్న అధికారులు ఎవరూ కూడా హెచ్చరికలు చేయకపోవటం వలనే నగరం వరదలకు కారణం అయ్యిందన్నారు. కాబట్టి దీనిలో మానవ తప్పిదం అనేది కచ్చితంగా ఉంది. దానివలనే ఇంతటి నష్టం జరిగిందన్నారు. తక్షణం ఆ అధికారులపై చర్యలు తీసుకోవటంతో పాటు బుడమేరు హెడ్ రెగ్యులేటర్ మరింత కట్టుదిట్టంగా ప్రతిష్ట పరచాలన్నారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే విధంగా బుడమేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద స్టోరేజ్ కెపాసిటీని పెంచాలన్నారు. నష్టపోయిన రైతులను పూర్తిస్థాయి ఆదుకోవాలన్నారు. ముంపు బాధితుల నష్టాన్ని అంచనా వేయటానికి కుటుంబ పరమైన హౌస్ హోల్డ్ సర్వే జరిపి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.అంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంబూరు శ్రీమన్నారాయణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పీసీఓఎస్ నిర్వహణకు సహజసిద్ధ చిట్కాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): మహిళల్లో పీసీఓఎస్ లక్షణాలను నిర్వహించడంలో సహాయపడటానికి, అనుభవజ్ఞులైన పోషకాహార నిపుణులు, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, అవసరమైన పోషకాలను అందించే బాదం, ఆకుకూరలు, పప్పులు, తృణధాన్యాల వంటి సహజ ఆహారాలను చేర్చడం, మొత్తం శరీర పనితీరు, శ్రేయస్సును మెరుగుపరిచే సమతుల్య, పరిశుభ్రమైన ఆహారాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పే ఆచరణాత్మక సలహాలను పంచుకున్నారు. 'తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఫుడ్స్‌పై దృష్టి పెట్టండి. పిసిఒఎస్‌ను నిర్వహించడానికి పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, గింజలు, బాదం వంటి గింజలు వంటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలను ఎంచుకోవడం చాలా అవసరం. కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్స్ యొక్క బ్లడ్ షుగర్ ప్రభావాన్ని తగ్గించడంలో బాదం, కీలక పాత్ర పోషిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో కొన్ని బాదంపప్పులను చేర్చడం వల్ల బ్లడ్ షుగర్‌ను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుంది. ఎల్డీఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇవన్నీ పీసీఓఎస్ లక్షణాలను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి' అని సూచించారు.

వరద బాధిత జర్నలిస్టులకు చేయూత

విశాలాంధ్ర-గన్నవరం : బుడమేరు వరదల్లో సర్వసం కోల్పోయిన విలేక రులు పులి శ్రీనివాసరావు, సుంకర నివాస్, బుఖ్య రాజకుమార్లకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా ఏపీయుడబ్ల్యుజే ఆధ్వర్యంలో సాయం అందచే శారు. మంగళవారం సాయంత్రం గన్నవరం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో జరిగిన కార్యక్రమం లో పుణ్యాచారిటీస్ చైర్మన్ జాస్తి పణి భూషణ్ కుమార్ సహకారంతో రూ.5వేలు, కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు బాధిత జర్నలిస్ట్ లు ముగ్గురి కి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి మున్నంగి నిరీక్షణ రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ధనియాల అప్పారావు, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు కలపాల కరుణాకర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోవాడ సునీల్ కుమార్, అక్కినేని పణింద్ర, భూక్య హరికృష్ణ, భూక్య రాజగోపాల్, దావులూరి దయాకర్, ముళ్ళపాటి చంద్ర కిరణ్, రేమల్లె రాజేష్, విలేకరులు పాల్గొన్నారు.

ఏలూరు కాలువకు కేసరపల్లి వద్ద పడిన గండిని వెంటనే పుడిపించండి : ఎలిజబెత్ రాణి

విశాలాంధ్ర-గన్నవరం : బుడమేరు వరదుకు గండి పడి పది రోజులు దాటినా నేటికీ ప్రభుత్వం ఏలూరు కాలువకు పడిన గండ్లు పుడ్చలేదు వరద తగ్గిన కాలువ ద్వారా వచ్చే నీరు ఆ గండ్లు ద్వారా ఆ ప్రాంత రైతులు మరియు జగన్ అన్నా కాలనీ నిర్మాణం చేసుకునేవారికి దీనివలన చాలా నష్టం జరిగింది జరుగుతుంది ఆ నష్టం చెప్పలేనిదని తమరికి అర్జీని ద్వారా తెలిపారు. కలెక్టర్ గారు ఈ విషయాలపై స్పందించి వెంటనే మరి కొన్ని అదనపు యంత్రాలనైనా ఏర్పాటు చేసి ఆ కాలువ గండ్లను పూడిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పూర్వ విద్యార్థులు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఫెర్రీలోని విజయ శక్తి విద్యాలయం వరదలతో పూర్తిగా మునిగిపోవడంతో విద్యార్థుల పుస్తకాలు కూడా పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. ఆ స్కూల్లో చదువుకున్న 2002 విద్యా సంవత్సరం బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు స్థానిక ఎంఈఓ చెరుకూరి పుష్పలత సమక్షంలో 260 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించారు. ప్రధానోపాధ్యాయులు తులసీ ద్వారా ఈ విషయం తెలియడంతో ఆనాటి మా తోటి విద్యార్థుల అందరి సహకారంతో 50 వేల రూపాయల విలువైన నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసి మాట్లాడుతూ ఎప్పుడో చదువుకున్న విద్యార్థులు అయినా తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థుల పుస్తకాలు నీటిలో పూర్తిగా తడిసిపోయాయని తెలుసుకున్న వెంటనే తమ సహచర విద్యార్థుల సహకారంతో సమయాన్ని వెచ్చించి ఇలాంటి కార్యక్రమం చేపట్టడం గర్వించదగిన విషయమని అన్నారు.

బుసక మేట తొలగించండి

విశాలాంధ్ర-ఘంటసాల : ఇటీవల కృష్ణానదికి వచ్చిన వరదల కారణంగా పంటలు పండించే లంక భూముల్లో బుసక మేట వేసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తొలగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆదిఆంధ్ర లేబర్ కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ కు మంగళవారం అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఘంటసాల మండలం పాపవినాశనం ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 438 మంది సభ్యులము మా లంక భూముల్లో పండించే పంటల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నామన్నారు. ఇటీవల కృష్ణానదికి సుమారు 12.50 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు రావడంతో మా లంక భూములు మునిగిపోవడంతో పాటు భూముల్లో వేసిన పట్టు పురుగుల షెడ్లు, మినుము, పసుపు, మొక్కజొన్న పైరులు తుడిచి పెట్టుకుపోవడమే కాక ఒక మీటరు ఎత్తున బుసక మేట వేసిందన్నారు. పంటలు పండించే లంక భూముల్లో మేట వేసిన బుసకను తొలగించేందుకు తమరు ప్రభుత్వ తరుపున అనుమతి ఇప్పించాలని కోరుతూ సొసైటీ సభ్యులు తహసీల్దార్కు అర్జీ సమర్పించినట్లు చెప్పారు. మేట తొలగించిన అనంతరం మరలా పట్టు పురుగులు, మినుము, పసుపు, మొక్కజొన్న పంటలు పండించుకోవడానికి అనువుగా ఉంటుందని వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ బుర్రె ఏసు, మునిపల్లి బుజ్జి, కుంపటి చిట్టి బాబు, కండెల భాస్కరరావు, బుర్రె చిన్నబుజ్జి, కుంపటి ఆనందరావు, మునిపల్లి రమేష్, కుంపటి శ్యామ్ బాబు, కైతేపల్లి మల్లేశ్వరరావు, కె.నాగ మునీంద్రరావు, జువ్వనపూడి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత లక్ష్యంగా ప్రభుత్వ సిబ్బంది ప్రదర్శన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు విస్సన్నపేటలో మంగళవారం ప్రభుత్వ అధికారులు, సిబ్బంది స్వచ్ఛతా హే సేవా కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మండలపరిషత్తు కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి, అక్కడ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ స్వచ్ఛత కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విస్సన్నపేట ఎంపీపీ పి.మేర్సీ వనజాక్షి, పంచాయతీ కార్యనిర్వాహణాధికారి హరికృష్ణ కుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పర్యవేక్షణలో విద్యాసంస్థలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మందు బిళ్ళల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొవ్వ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు విద్యార్థులకు ఈబిళ్లలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శివ కోటేశ్వరరావు, పి.హెచ్.ఎన్. డి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం మెండు జ్యోతి, సి హెచ్ ఓ నీలిమ, ఆశా వర్కర్స్ అనిత ఎం సువర్ణ వాణి తెలుగుదేశం నాయకుడు శీలం బాబూరావులు పాల్గొన్నారు. కూచిపూడి సిద్ధాంతం జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏ ఎన్ఎం దగానిపసుందర, ఆరోగ్య కార్యకర్త కే. రామాంజనేయులు, సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు, హెచ్ఎం జీవి సత్య ప్రసాద్, కార్యదర్శి ఇస్లావత్ భవాని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తాళం భజన, మురళీ కోలాటం పోటీలు

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల మండలం చిట్టూర్పులో శివాలయం వద్ద దేవీ నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా కృష్ణ జిల్లా, ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో తాళం భజన, మురళీ కోలాటం పోటీ ప్రదర్శనలు అక్టోబర్ 3 నుంచి 11వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుంచి రాత్రి 8:00 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుత్తికొండ వరప్రసాద్ తెలిపారు . ఘంటసాల లో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రాచీన భజన సాంప్రదాయాలను ప్రోత్సహించాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి మహోత్సవాలు సందర్భంగా చిట్టూర్పు లోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో జరిగే ఈ పోటీ ప్రదర్శనలలో ప్రథమ బహుమతి రూ. 10,000, ద్వితీయ బహుమతి రూ. 5000, తృతీయ బహుమతి రూ. 3,000 చొప్పున నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26వ తేదీలోపు భజన సమాచారం పేర్లు, గ్రామాల వివరాలతో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. పూర్తి వివరాలకు 9247443763 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.